RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 42 | ఆదిలాబాద్ | శనివారం,జూన్ 14, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి...
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి...
- విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి...
- గురుకుల పాఠశాల సదుపాయాలు డే స్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి





హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## మొహర్రం కు నిధులు విడుదల చేయాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా నిధులివ్వలేదు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : షియా ముస్లింలకు అత్యంత పవిత్ర మైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ గారి ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రం కు ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు. 2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని.. ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కేసీఆర్ గారి ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మొహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మొహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయండి

- నిపుణుల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోండి
- కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు



హైదరాబాద్, జూన్ 13 :: ఈ నెల 16వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరగనున్న రైతునేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్లకు తెలిపారు. ప్రతినిధులను ఆహ్వానించి, ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 500 కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని విస్తరించి, ఈ నెల 16 నుండి అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ చెప్పారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతునేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్లను కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. అంతకుముందు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, ఈ నెల 14న హైటెక్స్, హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.

టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీష్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమం సజావుగా జరగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి సిని రంగం నుండి అధిక సంఖ్యలో ప్రముఖులు వస్తున్నందున పార్కింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లను తీసుకున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు.

# మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి...

- తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్
- రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి
- ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు
- గ్లోబల్ లీడర్స్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం




హైదరాబాద్ :దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.

శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ ఓ 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ' మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర జీడీపీ ?16.12 లక్షల కోట్లకు చేరింది. 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9%)ను దాటేసింది. తలసరి ఆదాయం ?3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగాం. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించాం. 2 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

'ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ %-% రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. 'మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే... తెలంగాణ దాన్ని సృష్టిస్తుంది. అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గేరియా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి.

ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించండి' అని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మత్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



కొత్తగా సీఎం సీపీఆర్వోగా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రం మల్సూర్



విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియామకమైన నవీన్ మిత్తల్ శుక్రవారం ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం , విద్యుత్ శాఖమంత్రి భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలిశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం

**మృత్యుంజయుడిని పరామర్శించిన ప్రధాని మోదీ**

న్యూ ఢిల్లీ జూన్ 13 :ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డ బ్రిటిష్ జాతీయుడు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు PM Modi ఎ గుజరాత్ రాష్ట్రంలో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా బోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది మరణించారు. అయితే, ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు రమేశ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు.

## ప్రశాంతంగా ముగిసిన బార్ల డ్రా.

**లబ్ధిదారులను స్వయంగా కలిసిన కమిషనర్ సి. హరి కిరణ్**

**28 బార్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శంగా జరిగిందని కమిషనర్ వెల్లడి.**







హైదరాబాద్ : బార్ల దరఖాస్తు దారుల సమక్షంలో ప్రశాంతంగా డ్రా ప్రక్రియ ముగిసిందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దరఖాస్తుదారులకు, ఎక్సైజ్ అధికారులందరికీ ధన్యవాదాలు, డ్రాలో గెలుపొందిన లబ్ధిదారులకు కమిషనర్ శ్రీ హరి కరణ్ అభినందనలు తెలిపారు. శనివారం గోల్కొండ నార్సింగ్ ప్రాంతంలో ది అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్ హాల్లో జిహెచ్ఎంసి పరిధిలోని 24 బార్లకు 3,525 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారుల సమక్షంలో కమిషనర్ డ్రా తీశారు. డ్రా బాక్స్ లోని కమిషనర్ కాయిన్స్ తీసి ఇవ్వగా జాయింట్ కమిషనర్ హెడ్ క్వార్టర్స్ కే ఏ బి శాస్త్రి నెంబర్ దరఖాస్తుదారుల సమక్షంలో వెల్లడించారు. డ్రాలో బార్ షాప్ గెలుపొందిన లబ్ధిదారులు లబ్ధిదారులు అలాట్మెంట్ లెటర్ ని తీసుకొని వెళ్లాలని కమిషనర్ ప్రతి ఒక్కరిని కలిసి చెప్పారు. 90 రోజుల్లోగా బార్ల ప్రక్రియను పూర్తి చేసుకుని నడిపించుకోవాల్సిందిగా కోరారు. హైదరాబాద్ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్లు పి. దశరథ్, కే ఏ బి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ అనిల్ కుమార్ రెడ్డిలతోపాటు హైదరాబాద్ రంగారెడ్డిలోని అన్ని డివిజన్లో ఈఎస్లు ఇద్దరు అందరికి పేరుపేరునా కమిషనర్ అభినందనలు తెలిపారు. బాక్సులో కాయిన్స్ తిట్టినటువంటి జీవన్ కిరణాన్ని కూడా కమిషనర్ అభినందించారు. జిహెచ్ఎంసితోపాటు మిగిలిన నిజామాబాద్ మహబూబ్నగర్ జాల్ పల్లి ప్రాంతాల్లో కూడా ప్రశాంతంగా సిందని కమీషనర్ వెల్లడించారు.

## ఈ నెల 18 నుంచి సీపీగెట్ రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, జూన్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. మధ్యాహ్నం 3: 30 గంటలకు ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ తదితరులు ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం వంటి కోర్సుల్లోని సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకే అప్పగించారు. ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి సీపీగెట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు.

**మూడు విడతల్లో..**

పీజీ కోర్సుల్లోని సీట్లను ఈ సారి మూడు విడతల్లో భర్తీచేస్తారు. మొదటి విడత రిజిస్ట్రేషన్లు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు సీపీగెట్‌కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ బ్రోచర్‌ను సైతం అధికారులు విడుదల చేస్తారు. ఇది వరకు వికలాంగులకు 30 సీట్లకు ఒక సీటును


# సంపాదకీయం

## ప్రతి కదలికకు కీళ్లే కీలకం

మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన "ఆర్ట్రో" నుండి ఉద్భవించింది, అంటే "ఉమ్మడి", మరియు "ఐటిస్", అంటే "మంట". మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20-30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే ముున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు. కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని "ఆస్టియో ఆర్థ్రైటిస్" అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని "ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్' అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని "సొరియాటిక్ ఆర్థ్రైటిస్" అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని "రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని "వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్" అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలున్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే 'రోగ నిరోధక వ్యవస్థ'. మనం వ్యాధుల బారినపడకుండా.. ఎటువంటి సూక్ష్మక్రిములూ మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారా కాస్తుందీ వ్యవస్థ. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల 'ఆటో ఇమ్యూన్' సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువైన 'సైనోవియం' పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పులైతే శరీరంలోని ఏదో ఒకవైపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వైపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు. వ్యాధిని సత్వరమే గుర్తించి చికిత్స ఆరంభిస్తే ఈ కీళ్ల మార్పిడి అవసరం అంతగా రాదు. చిన్న కీళ్లకు ఈ మార్పిడి అవకాశమూ ఉండదు. అందుకే మందులతో చికిత్సకే ప్రాధాన్యం ఇస్తారు. కీళ్లవాతం బాధితుల్లో చాలామంది పూర్తి విశ్రాంతిగా పడుకుంటూ వ్యాయామం మానేస్తుంటారు. ఇది సరికాదు. వ్యాయామం చేయకపోతే కీళ్లు గట్టిగా బిగుసుకు పోతాయి. కొన్నిసార్లు ఆపరేషన్ చేసినా ఫలితం ఉండక పోవచ్చు. మందులతో నొప్పి తగ్గాక వ్యాయామం మొదలెట్టాలి. నొప్పి తగ్గుతున్న కొద్దీ వ్యాయామం చేసే సమయాన్ని కూడా పెంచుకోవాలి. ఏరోబిక్, యోగా, నడక వంటి వ్యాయామాలు ఏవైనా చేయొచ్చు. పొగ తాగకూడదు. బరువు పెరగ కుండా, శరీరానికి తగ్గట్లుగా ఉండాలి. ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తించకపోతే పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. దీనివల్ల శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. ఫలితంగా గుండెకు చేటు తెస్తుంది. అలాగే మెటబాలిజం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. మన జనాభాలో సుమారు ఒక శాతం మంది దీంతో బాధపడు తున్నారు. కీళ్ల 20 శాతం అరుగుదల ఉంటే, దాన్ని పెరగకుండా చూసుకోవాలి. మృదులాస్థి పెరగడానికి మందులు ఇస్తారు. అవి వాడాలి. సైక్లింగ్, ఈత వంటివి చేయాలి. దీని వల్ల కీళ్లపై ప్రభావం చూపదు. నిర్ణీత మోతాదులో డాక్టర్ల సూచన మేరకు నడవవచ్చు. ఏదైనా సమతుల్య మైన శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ దీర్ఘకాలిక సమస్య. కాబట్టి చికిత్స కూడా దీర్ఘకాలం, జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది.

# అక్షరయానంలో ఒక ఉద్యమ ప్రతీక

తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 - జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నింపి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచు కున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు.సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా వ్యక్తిగత భావాలకంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. "నాగభైరవ ఖండికలు", "నాగభైరవ గేయాలు" వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు. విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. "విమర్శలో నాగభైరవ", "విమర్శ వ్యాసాలు" వంటి



గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. "తెలుగు సాహిత్య వికాసం", "ప్రాచీన తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన" వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి. అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి. నాటక రచయితగా ఆయన 'గొడుగు', 'నిశ్శబ్ద ఉద్యమం' వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా 'మూసిన కళ్ల వెలుగు' వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు. నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది. అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమకారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం - ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు. 1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతున్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం - ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం. ఇందువల్లనే ఆయన్ని "ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత"గా అభివర్ణించవచ్చు.

# సాహిత్యమూ, పాత్రికేయమూ

## కలిసిన జీవనయానం

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు ౹ నండూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్రప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గొల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా? నాఖ్యానము', 'జేజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ-నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు. ఆయన సోదరుడు నండూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే. నండూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా దృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ౹ రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ౹ నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్యంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నండూరి పార్థసారథి సాహిత్యమూ, దృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.

# తాత్వికత, మానవతా సమ్మేళనాలు బుచ్చిబాబు రచనలు

తెలుగు సాహిత్యంలో 'బుచ్చిబాబు' అనే పేరు వినగానే, మనిషి అంతరంగాన్ని, మానసిక సంఘర్షణలను సూక్ష్మంగా విచిత్రంగా ఆవిష్కరించే రచయితగా ఒక ప్రత్యేక గుర్తింపు వెంటనే ఉట్టిపడుతుంది. బాహ్య ప్రపంచపు చిత్రణ కన్నా వ్యక్తి అంతర్మనస్సు, బాధలు, ఆత్మవేదన, ఆలోచనల ప్రవాహాన్ని తన రచనల్లో ఆవిష్కరించిన బుచ్చిబాబు, కాలానుగుణంగా మార్పులకు లోను కాని సాహిత్య సంపదను తెలుగు భాషకు అందించారు. ఆయన రచనలు తాత్వికతతో పాటు మానవతా భావనల సమ్మేళనంగా నిలుస్తాయి. బుచ్చిబాబు అసలు పేరు శివరాజు వెంకట సుబ్బారావు. ఆయన 1916 జూన్ 14న ఏలూరులో జన్మించారు. విద్యాభ్యాసం గుంటూరు, మద్రాస్, నాగపూర్‌లో సాగి, ఎం.ఏ. పూర్తి చేసి ఆంగ్లంలో పదునైన పరిజ్ఞానాన్ని పొందారు. కొంతకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన 1945 నుండి మరణించే వరకు ఆలిండియా రేడియోలో విధులు నిర్వహించారు. ఆంగ్లంలో 'సంతోష్ కుమార్' అనే కలం పేరు తోనూ, తెలుగులో 'బుచ్చిబాబు'గా రచనలు చేశారు. బుచ్చిబాబు రచనా ప్రస్థానం విద్యార్థి దశలోనే మొదలైంది. ఆంగ్లంలో 'జువెనిలియా', 'బ్రోకెన్ వయోలిన్' వంటి కవితలతో పాటు, తెలుగులో 'పశ్చాత్తాపం' కథతో ప్రారంభమైన ఆయన సాహిత్య యాత్ర అనేక రూపాల్లో వికసించింది. ఆయన రచనలపై సోమర్‌సెట్ మామ్, ఓ.హెన్రీ ప్రభావం స్పష్టంగా కనిపించినా, తనదైన శైలితో, స్వయంగా అభివృద్ధి చెందిన రచయితగా గుర్తింపు పొందారు. బుచ్చిబాబు సుమారు 82 కథలు, 40 పైగా వ్యాసాలు, నాటికలు, నాటకాలు, ఒకే ఒక నవల, వచన కావ్యం, సాహిత్య పరామర్శ గ్రంథం, స్వీయ చరిత్ర మొదటి భాగం, పీఠికలు, పరిచయాలతో తన రచనా సామర్థ్యాన్ని విస్తరించారు. బుచ్చిబాబు రచనలలో మైలురాయి అయిన రచన "చివరకు మిగిలేది" అనే నవల. ఇందులోని దయానిధి అనే పాత్ర మానవ సంబంధాల్లోని సంక్లిష్టతలను, మానసిక వ్యధలను ప్రతిబింబిస్తుంది. తల్లి పాత్రపై వచ్చిన నిందలు, కుటుంబ అనుబంధాల తూటాలు, వ్యక్తిత్వ విపరిణామం వంటి అంశాలను తాత్వికం గాను, భావోద్వేగపూరితం గానూ విశ్లేషించారు. ఈ నవల, వ్యక్తి అంతరంగ యాత్రగా సాగిపోతూ, మానసిక పరిశీలనకు ప్రతినిధిగా నిలుస్తుంది. 'అజ్ఞానం' వచన కావ్యంగా వెలువడిన బుచ్చిబాబు తాత్విక రచన. ఇందులో జ్ఞానం, అజ్ఞానం మధ్య పరస్పర సంబంధాన్ని ప్రశ్నిస్తూ, మానవ లోపాలను, ఆశయాలను రచయిత బహిర్గతం చేస్తాడు. బుచ్చిబాబు కథల సంపుటాలు 'మేడమెట్లు', 'బుచ్చిబాబు కథలు' మొదటి, రెండవ భాగాలు రూపంలో ప్రచురించ బడ్డాయి. 'నన్ను గురించి కథ వ్రాయవూ?', 'అరకులోయలో కూలిన శిఖరం', 'ముగింపు మీకు తెలుసు' వంటి కథల్లో ఆయన లోతైన మానవ అర్థవంతతను, మానసిక సంఘర్షణలను ఆకళింపు చేస్తారు. సాధారణ సంఘటనలనే అసాధారణమైన మనోభావాల చిత్రణగా మలచడంలో ఆయన నైపుణ్యం చూపారు. నాటక రచన లోనూ బుచ్చిబాబు ప్రత్యేక స్థానం సంపాదించారు. 'ఆద్యంతాలు మధ్య రాధ', 'ఉత్తమ ఇల్లాలు', 'ఒకే నిద్ర - ఎన్ని కలలు' వంటి నాటకాలు సామాజిక సంబంధాల్లోని సున్నితత్వాన్ని, భావోద్వేగాల సంఘర్షణను ప్రతిబింబించాయి. నాటికల రూపంలో వచ్చిన 'శిష్యరక్షిత', 'ఒమర్ ఖయ్యాం' వంటి రచనలు వచన ప్రాముఖ్యతను సూచిస్తాయి. 'షేక్స్పియర్ సాహిత్య పరామర్శ' వంటి గ్రంథం ద్వారా బుచ్చిబాబు సాహిత్య విమర్శకుడి గానూ గొప్ప చైతన్యాన్ని ప్రదర్శించారు. ఆయన ఆత్మ కథాత్మక రచన 'నా అంతరంగ కథనం'లో తన బాల్యానుభవాలను పంచుకోగా, 'నన్ను మార్చిన పుస్తకం' వంటి వ్యాసంలో వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన రచనల్ని గుర్తుచేశారు. బుచ్చిబాబు రచనా శైలి విశిష్టమైనది. పదజాలంలో ఆర్భాటం లేకుండా, అంతర్ముఖత కలిగిన భాషను ఉపయోగించడంతో పాటు, పాత్రల మానసిక స్థితిగతుల్ని ఆవిష్కరించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచారు. బాహ్య సంఘటనలను కథాంశంగా తీసుకొని, వాటి వెనుక దాగి ఉన్న మానవ భావజాలాన్ని ఆయన వెలికి తీశారు. తాత్వికత, మానవ సంబంధాల విశ్లేషణ, వ్యక్తి మనోభావాల సూక్ష్మ చిత్రణలో ఆయన రచనలు అగ్రగామిగా నిలుస్తాయి. బుచ్చిబాబు రచనలు వ్యక్తిగత అనుభవాలనే గాక, సమాజాన్ని దాని ప్రక్కనుండి గమనించి ప్రతిబింబించే ప్రయత్నంగా కూడా నిలుస్తాయి. మానసిక సంఘర్షణకు మౌలిక గమనాన్ని ఇవ్వడం ద్వారా, ఆయన రచనలు ఆత్మన్వేషణకు మార్గదర్శిగా మారాయి. 1967 సెప్టెంబరు 20న బుచ్చిబాబు హృద్రోగంతో మరణించారు. కానీ ఆయన రచనలు, ఆలోచనలు, తాత్విక విశ్లేషణలు సమకాలీనతను అధిగమించి, శాశ్వత రూపంలో నిలిచి పోయాయి. ఒకే నవలతో తెలుగు నవలా సాహిత్యంలో అపూర్వ స్థానం పొందిన బుచ్చిబాబు, తక్కువ రచనలు చేసినా, నాణ్యతతో ఆ స్థాయిని చాటుకున్నారు. తెలుగు సాహిత్యంలో బుచ్చిబాబు ఒక మనో విశ్లేషకుడిగా, జీవితాన్ని లోతుగా పరికించే తాత్వికుడిగా, మానవతా భావనలకు ప్రతినిధిగా నిలిచారు. ఆయన రచనలు కాలానుగుణ మార్పులపై ప్రభావం చూపగలిగిన అర్థవంతమైన సాహిత్యంగా పాఠక హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయి.

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న "ప్రపంచ రక్త దాతల దినోత్సవము"ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %-ూా, దీ,ూాదీ, ూ% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది.ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజులు నియంత్రించాలి

**కలెక్టరేట్ ఏవో కు ప్రజాసంఘాల వినతి**



నారాయణపేట టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంతోపాటు మరికల్, కోస్గి ,మద్దూర్, మక్తల్ తదితర పట్టణాలలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు బాలప్ప ,ఉడ్మల్ గిద్ద గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం కలెక్టర్ రేట్ ఏవో జయసుధకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు .ప్రైవేటు పాఠశాలల సరిపడు గదులు, మైదానము కనీస వసతులు కూడా ఏర్పాటు చేయకుండా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారని వారు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. అంతేకాక పాఠశాల పుస్తకాలు, యూనిఫామ్స్ ,షూస్ టై బెల్టు లను వారి పాఠశాలలోనే విద్యార్థులకు విక్రయిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నాయని ఇలాంటి పాఠశాలలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిల్లాలో కొన్ని పాఠశాలల ను యజమానులు విద్యాశాఖ అనుమతి లేకుండా నడుపుతున్నారని ఇట్టి పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, దామోదర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రామ సభల ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం

**నయబ్ తహశీల్దార్**



బెల్లంపల్లి, జూన్13 (వుదయం ప్రతినిధి) రెవెన్యూ గ్రామసభల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తాండూరు ఇంచార్జి నయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాండూరు మండలం చౌటపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలో రైతుల నుంచి ఆర్ఐ పద్మజ తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని కొత్తగా తీసుకు వచ్చారన్నారు. ఈ భూభారతి చట్టంలో సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉందని, గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూములు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సదస్సులో రికార్డు అసిస్టెంట్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్లు అజయ్, శారదా, సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబాటలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా: జూన్, 13 (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో?భాగంగా జూన్ 13న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వేడుకల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సునీత ముఖ్య అతిథులుగా హాజరై, సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి విద్యారంభాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి, పిల్లలు నిత్యంబడికి హాజరై విద్యలో ముందంజ వేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయ సిబ్బంది, బలమైన మౌలిక సదుపాయాలు, ఉచిత విద్యా సరఫరాలు వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సునీత మాట్లాడుతూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమన్వయంగా పనిచేస్తే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి మార్గం సులభమమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం, పిల్లలకు సుమారు రూ. 3,000 విలువైన స్లేట్లు, పలకలు, పెన్సిల్స్, నోట్‌బుక్స్ తదితర విద్యా సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. విజయ్ కుమార్, ఐఈఆర్పీ సుమలత, ఐకెపి సీసీ శారద, ఏఏసీసీ సభ్యులు, తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుద్ధ్య కార్మికురాలు సునీత పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విచ్చేసిన అతిథులకు స్వీట్లు పంపిణీ చేశారు. చిన్నారుల అక్షరాభ్యాసంతో పాఠశాల ఆవరణ విద్యావాతావరణంతో గలగలలాడిందని పలువురు పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్య అన్నిట్లో ముఖ్యమైన ఆస్తి ఎంత చదివితే అంత ఆస్తి సంపాదించినట్టే




జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వుదయం ప్రతినిధి) విద్య అన్నిట్లో ముఖ్యమైన ఆస్తి అని ఎంత చదివితే అంత ఆస్తిని సంపాదించినట్లే అని మహదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి గుడాల అరణ, కాలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వామన్ రావు అన్నారు శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత యూనిఫామ్స్, ఉచితపాఠ్యపుస్తకాల తోపాటు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు బి రాజిరెడ్డి అధ్యతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి గుడాల అరణ, కాలేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వామన్ రావు లు విద్యార్థులకు పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల నిద్దేశించి ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి విద్యభివృద్ధికి ప్రత్యేక స్థానంలో ఉంచేందుకు అన్నిటిని ఉచితంగా అందిస్తున్నదని అన్నారు అందరు ప్రభుత్వస్కూల్ లోనే చేరి చదువుకోవాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్ ఉండి నాణ్యమైన విద్య బోదిస్తున్నారని కావున అందరు గవర్నమెంట్ స్కూల్ లో చేరాలని కోరారు. చదువు అన్నింట్లో ముఖ్యమైన అస్తి అని ఎంత చదివితే అంత అస్తి సంపాదించినట్టెనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకుడు,కోట,నమ్మయ్య,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి తోపాటు విద్యార్థుల తల్లితండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో విషాదం

మెదక్, జూన్ 13(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రామాయంపేట ఎస్సీ కాలనీలో నివాసం ఉండే టంకరి రాము (34) సాయంత్రం ముంబయి సముద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి బోట్ ప్రయాణం చేశాడు. అనంతరం బోట్ దిగి వస్తున్న క్రమంలో వేగంగా నీటి అలలు రావడంతో కొట్టుకుపోయి మృతి చెందాడు. అందరితో సరదాగా గడిపిన వ్యక్తి అంతలోనే నీటిలో మునిగి చనిపోయాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్జూన్ 13వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం బాన్సువాడ గ్రామానికి చెందిన గైని కుమార్ కి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 13, 500 రూపాయల చెక్కును మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం అందచేశారు. వారితోపాటు మాజీ సర్పంచ్లు నవాబ్ పటేల్, సాయిలు, గోపాల్ రెడ్డి నాయకులు అల్లమయ్య, నర్సింలు, సంగయ్య, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

**-గుర్తుతెలియని వాహనం "ఢీ" కొట్టి క్షతగాత్రుడైన బొంత శ్రీనివాస్ ను 108 అంబులెన్స్ ఎక్కించి ఎంజీఎం కి తరలించిన.....**

**వర్ధన్నపేటఎమ్మెల్యే కెఆర్. నాగరాజు....**



పర్వతగిరి, జూన్ 13వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి మండలంలోని అనంతారం గోపాలపల్లి కొంకపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కు మీ పూజలో పాల్గొని తిరిగి వర్ధన్నపేట మండల పరిధిలో పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొనే సందర్భంగా అనంతారం నుంచి గోపనపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి క్షతగాత్రుడైన బొంత శ్రీనివాస్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించి అంబులెన్స్ లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించి ఎంజీఎం సూపర్డెంట్ తో ఫోన్ లైన్ లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరినారు.

స్థానిక ఎమ్మెల్యే గారి వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీవో రాజేందర్ గౌడ్



సత్తుపల్లి / వేంసూరు జూన్ 13 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని ఎర్రగుంటపాడు లో గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ జార్జ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# ఆదిలాబాద్‌లో వర్షం

ఆదిలాబాద్, జూన్ 13వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్‌లో శుక్రవారం జోరు వాన కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ ఉండగా, ఆ తరువాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి భారీ వర్షం కురిసింది.

దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. మరోవైపు భారీ వర్షానికి పలుచోట్ల మురుగు కాలువలు పొంగి ప్రవహించాయి. పట్టణంతో పాటు పలు మండలాల్లో సైతం వర్షం కురుస్తుంది.

# నార్నూర్ మండలంలో కురిసిన భారీ వర్షం

బోథ్, జూన్ 13వుదయం ప్రతినిధి): నార్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తతతో కరెంటు సరఫరాలో నిలిపివేశారు. పక్క మండలమైన గాదిగూడలోని పిప్రి గ్రామంలో పిడుగుపాటుకు గుర్రై పొలంలో నలుగురు మరణించడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలో ఉన్నారు. మరో 3 రోజులు వాన కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

# నిర్మల్ సోఫీ నగర్ దర్గాలో ఎమ్మెల్సీ ప్రార్థనలు

నిర్మల్, జూన్ 13వుదయం ప్రతినిధి): ప్రసిద్ధ సోఫి అహ్మద్ అలీ షా శుత్తారి వ ఖాద్రీ వారి దర్గాలో ఎమ్మెల్సీ మిర్జా రెహమత్ బేగ్ శుక్రవారం తెల్లవారుజామున ప్రార్థనలు చేశారు. నిర్మల్ లోని సోఫీ నగర్ ప్రాంతంలో ఉన్న ఈ దర్గా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దర్గా సజ్జాదే నషీన్ సోఫీ జిశాన్ అహ్మద్ పాష ఖాద్రీతో ఉర్సు ఉత్సవాల నిర్వహణ తీరుపై చర్చించారు. ఇందులో ఎంఐఎం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజీం బిన్ యాహియా, మజహర్ లు ఉన్నారు.

# సొంతటికలను నిజం...

**-10 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే...**

**-రైతులకు వరం లాంటిది మేలు చేసే చట్టమని చెప్పిన ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 13వుదయం ప్రతినిధి): పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టి నగర్ గ్రామంలో జరిగిన భూభారతి సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రైతులకు ఎంతో మేలు చేస్తుందని రైతులకు పట్టాలి ఇవ్వటం భూ సమస్యలు పరిష్కరించటం ఈ యొక్క భూభారత్ ద్వారా జరుగుతుందని రైతులందరికీ కూడా ఎంతో ఉపయోగపడుతుందని మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూ ఈ యొక్క భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ముగ్గురు మంత్రులకు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు పేదలకు ఉచిత కరెంటు ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు వసతులతో విద్య ఆసుపత్రిలో వైద్యం ఇలా అన్ని రకాలుగా పథకాలు ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నారని ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ద్వారా సొంతటికలను నిజం చేస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు తాసిల్దార్ జి శిరీష, ఎంపీడీవో జమల రెడ్డి, డిటి నరేష్, పోతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, జి సతీష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు మేనమామైన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వుదయం ప్రతినిధి)

సాధారణంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుంటాం అండగా ఉంటామని చెబుతుంటారు. ఓట్లు ఎన్నికల అయిపోయి అధికారంలోకి వచ్చినా రాకపోయినా మళ్లీ ఆ పేదింటి వైపు కానీ కార్యకర్తల వైపు కానీ కన్నెత్తి చూడరు ఇక నమ్ముకున్న కార్యకర్తలైతే తమ గోడు చెప్పుకోవడం తప్ప కనీసం వారి అవసరాలు తీర్చరు ఇలాంటి సంగటనలు నేటి సమాజంలో జరుగుతూనే ఉన్నాయి కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోంది. ఓ మాజీ ఎమ్మెల్యే తన పార్టీ కార్యకర్త పుత్రిక కర్ణవేదన కార్యక్రమంలో మేనమామ స్థానంలో కూర్చుండి వేడుకను పూర్తి చేశారు మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ప్రమీల విజేందర్ దంపతుల కుమార్తెలు రాజేశ్వరీ, స్వర్ణలతల కర్ణవేదన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ ఇద్దరు చిన్నారులకు మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%-%శైలజ దంపతులు ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ముందుకు నడిపించడం ఎక్కడా చూడలేదని, ఇది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల గొప్పతనమంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

# బీరాపల్లి లో అమ్మ మాట అంగన్వాడి బాట



సత్తుపల్లి/ వేంసూర్ జూన్ 13 (వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల పరిధిలోని బీరాపల్లి సెక్టార్ బీరాపల్లి 2 అంగన్వాడి కేంద్రంలో , అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంను శుక్రవారం సిడిపిఓ మెహరున్నిసా బేగం ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా 20 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేపించారు. పోషక విలువల ఆహార పదార్థాలు ప్రదర్శించారు. వెంకటేశ్వరరావు మనవరాలి పుట్టినరోజు సందర్భంగా పలకలు బలపలు ఉచితంగా అందజేశారు. సందర్భంగా ఇంటింటికి తిరిగి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు ఆహారం, ఆరోగ్యం త్రాగు నీరు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు నివారణ గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసుకోవడం, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి అంగన్వాడి టీచర్ లు నాగలక్ష్మి వెంకటమ్మ చంద్ర కళావతి వెంకటలక్ష్మి ఆశా వర్కర్ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీవో రాజేందర్ గౌడ్



సత్తుపల్లి / వేంసూరు జూన్ 13 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని ఎర్రగుంటపాడు లో గురువారం నిర్వహించిన రెవిన్యూ నదస్సులో వచ్చిన దరఖాస్తులను కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు.

కార్యక్రమంలో ఆర్ ఐ జార్జ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# తీరనున్న గాయత్రీ నగర్, అర్బన్ కాలనీ వరద నీరు ముంపు సమస్య



దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): జూన్ 13(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పరిధిలోని అప్పుకుంట చెరువు అలుగు నుంచి వచ్చే వరద నీరు వర్షాకాలంలో దమ్మపేట గాయత్రీ నగర్ ని ముంచడంతో పాటు సెయింట్ మేరీస్ స్కూల్ నుండి పశు వైద్యశాల వరకు నీరు మెయిన్ రోడ్డు డివైడర్ వరకు పోటెత్తి, వరద నీరు నిలిచి, వరద ప్రాంతంలా తలపించే పరిస్థితిని దమ్మపేట గ్రామస్తులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించిన తుమ్మల నాగేశ్వరావు ఆర్ అండ్ బీ అధికారులకు ఫోన్ చేసి, వెంటనే సమస్యను పరిష్కరించమని ఆదేశించారు. తదనంతరం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చొరవతో ప్రస్తుత వర్షాకాలంలో వరద నీరు పోటెత్తకుండా బాలాజీ దియేటర్ వద్ద డ్రైనేజ్ మార్పులు, అర్బన్ కాలనీ వెళ్ళే జంక్షన్ వద్ద కల్వర్టు లో మార్పు చేసి రోడ్డుకి ఇరువైపులా ఉన్న డ్రైనేజ్ ల ద్వారా వరద నీరు వెళ్ళే విధంగా చేయవలసిన మార్పులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఆర్ అండ్ బి శాఖ డి.ఇ ప్రకాష్, శుక్రవారం ఎ.ఇ, రామిశెట్టి శ్రీనివాసరావుని సిబ్బందిని పంపి, వరద నీరు వెళ్ళడానికి డ్రైనేజీలో మార్పులకు అనుగుణంగా కొలతలు తీసుకొని కార్యాచరణ చేపట్టనున్నాము అని ఆర్ అండ్ బీ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల అచ్యుతారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూన్ 13(వుదయం ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించి సింగరేణి కాలరీస్ డైరెక్టరుగా బదిలీ అయిన గౌతం పొట్రు ను జిల్లారెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కొలు పలికారు. గౌతం పొట్రు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరుగా 2023 అక్టోబరు 13న బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం ఎనిమిది నెలలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజేయందర్ రెడ్డి, డిఆర్ ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, ఆర్‌డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, జిల్లాలోని తహాశీల్లార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు జ్ఞాపికను అందించి, శాలువాలు కప్పి, పూలమొక్కలు, పూలబొకేలతో ఘనంగా సత్కరించి ఘనంగా విడ్కోలు పలికారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి, కలెక్టర్కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లారెవెన్యూ అధికారిణి,



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూన్ 13(వుదయం ప్రతినిధి ):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డిఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు తిరుపతికి ప్రత్యేక రైలు ప్రారంభం



హుస్నాబాద్ జూన్ 13(వుదయం ప్రతినిధి): కరీంనగర్ నుండి తిరుపతి , తిరుపతి నుండి కరీంనగర్ కి వెళ్ళే రైలు ను నిత్యం నడిపించాలని ఇప్పటికే పలుమార్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ రైలు ద్వారా తిరుపతి వెళ్ళే ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గత నెల 22 న కరీంనగర్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభం సందర్భంగా తిరుపతి రైలు పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించిన రైల్వే శాఖ కరీంనగర్ నుండి తిరుపతి కి వెళ్ళే రైలు సేవలను పెంచుతూ ఈరోజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రత్యేక రైలు జూలై 6 నుండి జూలై మధ్య నడిపించనున్నారు. ఇది ప్రతి ఆదివారం రాత్రి 7:45 గంటలకు తిరుపతి నుండి బయలుదేరి సోమవారం ఉదయం 10:00 గంటలకు కరీంనగర్ చేరుకోనుంది. సోమవారం సాయంత్రం 5:30 కి కరీంనగర్ నుండి బయలుదేరి మంగళవారం ఉదయం 8:25 కి తిరుపతి చేరుకోనుంది. ఈ ప్రత్యేక రైలు ప్రయాణికుల రద్దీని బట్టి రెగ్యులర్ గా నడిచే అవకాశం ఉంటుంది. కరీంనగర్ నుండి తిరుపతి కి ప్రత్యేక రైలు వేసిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రత్యేక రైలును ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## భూ తగాదాలకు నైపుణ్య సర్వేయర్ లతో చెక్ : భోగి సువర్ణ సురేష్



వరంగల్ ఈస్ట్ జూన్ 13 ( వుదయం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన జూనియర్ సర్వేయర్ లను గుర్తించి 50రోజుల పాటు ప్రభుత్వమే ట్రయినింగ్ ఏర్పాటు చేసి భూ కొలతల పైన అవగహన కలిపించి నైపుణ్యం సాధించిన వారిని భూ భారతి సర్వే లో ఉపయోగించుకొని వారికి ప్రభుత్వం ద్వారా లైసెన్స్ అందజేస్తుందని అందులో భాగంగా ఫీల్డ్ సర్వే లో భాగంగా ఖిలా వరంగల్ రైతుల భూములను సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రభుత్వ సర్వేయర్స్ కోఆర్డినేటర్ ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ సర్వే జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న స్థానిక 37 డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ నూతనంగా సర్వేయర్లు గా భూ సర్వే చేయబోతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ భూ సమస్యల పరిష్కారం కోసం నూతన భూ భారతి పోర్టల్ లో సర్వేయర్స్ అవసరాన్ని గుర్తించి ప్రతి జిల్లాలో అర్హత కలిగిన సర్వేయార్లకు 50రోజులు శిక్షణ అందించి ప్రతిభ కలిగిన వారికి ప్రభుత్వం లైసెన్సు అందించి ఉపాధి కల్పిస్తుందని రాబోయే కాలంలో నైపుణ్యం కలిగిన సర్వేయర్స్ తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని.. శిక్షణ తీసుకున్న సర్వే యర్స్ అందరు ప్రజలకు సేవా దృపదం తో ఉండాలని భవిష్యత్ లో అందరు మంచి పేరు తెచ్చుకోవాలని. ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అనంతరం రైతుల భూములలో ఏ విదంగా కొలతలు నిర్వహించాలో సీనియర్ సర్వేయర్ ఆకుతోట రమేష్ నేత్రుత్వంలో సూచనలు సలహాలు ఇస్తూ ఫీల్డ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యప్తంగా అన్ని మండలాల నుండి నూతన సర్వేయర్లు, రైతులు నరేష్, ప్రభాకర్, కర్ణాకర్ లతో తదితరులు పాల్గొన్నారు.

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోండి పటాన్ చెరు మండల విద్యాశాఖాధికారి కి వినతి పత్రం అందజేసిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి): మండల పరిధిలో అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే 2009 విద్యాహక్కు చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని అడ్మిషన్ డొనేషన్ ఫీజు పేరుతో తల్లిదండ్రులపై అధిక భారాన్ని మోపుతున్నారని యూనిఫాం మరియు పుస్తకాలు అధికరేట్లకు అమ్ముతు నిభంధనలకు తూట్లు పొడుస్తున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది పై విషయాలన్ని ఎం.ఈ ఓ గారి దృష్టికి తీసుకెళ్ళిన మెట్టుశ్రీధర్ వాటి పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది

# ప్రతి రంగు వెనుక ఓ కల.. 'గణిరాజు' కథ ఒక స్ఫూర్తిదాయకం

## – ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' సీజన్ ఆరులో ఈ విజయగాథ




విశాఖపట్నం, జూన్ 13, 2025: ప్రతి రంగు వెనుక ఒక కల ఉంది, ప్రతి కల వెనుక ఒక కథ ఉంది. ఆ కథ వెనుక శ్రమ, త్యాగం, విశ్వాసం ఉన్నాయి. గోడలపై రంగులు వేసే ఆ చేతులు తమ జీవితాన్ని రంగుల మయంగా మలిచాయి. కష్టాన్ని నమ్మిన చేతులకు, ప్రతిభను నమ్మిన మనసుకు విజయం సునాయాసం అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' లో విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. 'ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ అకాడమీ' ద్వారా పాఠాలు నేర్చుకొని తమ జీవితాలను మార్చుకున్న కాంట్రాక్టర్ల స్ఫూర్తిదాయక కథలు ఎన్నో ఎన్నెన్నో.. ఇప్పటివరకు ఢిల్లీకి చెందిన జునైద్ కాజ్మీ, గుజరాత్‌లోని మధపార్‌కు చెందిన అమృత్ బెన్, వారణాసి నుంచి బంటి బింద్ కథలు మనం చూశాం. ఆ మార్గంలోనే విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం కథను 'కామ్యాబీ కే రంగ్' సీజన్ 6లో ప్రస్తు?తించారు. ప్రతి కథ ప్రత్యేకమైనదే. అయినా, ఈ కథలన్నిటి కలిపే ఉమ్మడి లక్ష్యం ఒకటి ఉంది, అదే వృద్ధికి తపన, కలలు కనే ధైర్యం, శ్రమ, సంకల్పం. ఈ కథలు సాహసగాథలు మాత్రమే కాక, ప్రతి ఇంటి వెనుక ఉన్న శ్రమ, శిక్షణ, ఆశయాలను కూడా ప్రతిబింబిస్తున్నాయి. ఏషియన్ పెయింట్స్ ప్లాట్‌ఫాం ద్వారా లక్షల మందికి ప్రేరణ ఇస్తుంది. వారిలో ఒకరు విశాఖపట్నంకు చెందిన గణిరాజు సిరిపురం. కష్టం, పట్టుదలతో తన జీవితాన్ని విజయగాథగా మార్చుకున్న మనిషి ఆయన. చిన్నప్పటి నుంచి గణిరాజుకు చదువుపై మక్కువ ఎక్కువ. కానీ కుటుంబాన్ని పోషించడానికి బాధపడుతున్న తండ్రిని చూసి తన కలలను పక్కన పెట్టి కుటుంబాన్ని ఆదుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారు. ఎలాంటి పనైనా చేసే గణిరాజు తన ఆశలను గుండెల్లో దాచుకున్నారు. పెయింటింగ్ పనిలో పడ్డారు. ప్రతి బ్రష్‌స్ట్రోక్‌తో తనను తాను తిరిగి కనుగొనడం మొదలుపెట్టారు. గోడలకు మాత్రమే కాదు, తన జీవితానికీ రంగులు నింపడం ప్రారంభించాడు. కస్టమర్ల ఆశలు పెరిగే కొద్దీ తనను తాను మెరుగుపరచుకోవాలన్న ఆలోచనలో పడ్డాడు. ఆ సమయంలో ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ అకాడమీ తనకు ఒక వరంలా కనిపించింది. ఈ ప్లాట్‌ఫాం ద్వారా ఇంటీరియర్ డిజైన్ కన్సల్టెన్సీ (ఐడీసీ) వంటి ఆధునిక శిక్షణ పొందారు. ఈ శిక్షణ ఆత్మవిశ్వాసంతో పాటు పని పట్ల గౌరవం, జీవితంపై స్పష్టతను ఇచ్చాయి. ఇప్పుడు గణిరాజు కేవలం పెయింటర్ కాదు. ఒక కళాకారుడు. ఆయన పనికి ఒక గుర్తింపు ఉంది. మళ్లీ మళ్లీ వచ్చే కస్టమర్లు ఉన్నారు. ఇప్పుడు ఈ వృత్తిలో ఆయన నైపుణ్యం కలిగిన వ్యక్తి. ఈ కథ ద్వారా మనకు తెలిసే విషయం ఏమిటంటే, సరైన అవకాశం దొరికితే, ఎటువంటి కష్టమైన జీవితం అయినా అర్థవంతమైన ప్రయాణంగా మార్చవచ్చుని. గణిరాజు సిరిపురం 'కామ్యాబీ కే రంగ్' లో ఒక నిజమైన నాయకుడు.

ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ

కామ్యాబీ కే రంగ్ అనేది ఒక సాధారణ క్యాంపెయిన్ మాత్రమే కాదని, వ్యక్తుల విజయాన్ని మనస్ఫూర్తిగా జరుపుకునే ఒక ఉత్సవం అన్నారు. చిన్న స్థాయిలో ఉన్న పెయింటర్లు, కాంట్రాక్టర్లు సమాజంలో ఎదగడం చూశామన్నారు. ఈ ప్రయాణం మాకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఇది ఒక బ్రాండ్‌గా కాకుండా, వాళ్లను నమ్మిన భాగస్వాములుగా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ అకాడమీ దేశవ్యాప్తంగా దాదాపు తొమ్మిది లక్షల మందికి శిక్షణ ఇచ్చిందన్నారు. ఇప్పటివరకు 21 లక్షలకు పైగా ట్రైనింగ్ సెషన్లు నిర్వహించిందన్నారు. ఈ శిక్షణలోని పెయింట్ అప్లికేషన్, వాటర్‌ప్రూఫింగ్, ఉడ్ ఫినిషెస్, మెషినరీ వాడకం, కస్టమర్ సర్వీస్ ఉన్నాయన్నారు. ఉదాహరణకు సబ్యసాచీ కలెక్షన్ ఫర్ ఏషియన్ పెయింట్స్ అన్నారు. ఈ అకాడమీ కేవలం నైపుణ్యం పెంచడమే కాదని, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, అవకాశాలను పెద్ద స్థాయిలో అందించడంలో కీలకంగా ఉందన్నారు. తాజా నివేదిక ప్రకారం.. 79 శాతం మంది తమ ఆదాయాన్ని పెంచుకున్నారన్నారు. 88 శాతం మందికి మరింత పని వచ్చిందన్నారు. 86 శాతం మందికి సామాజిక గౌరవం లభించిందన్నారు. దాదాపు 80 శాతం మంది ఈ కార్యక్రమాన్ని ఇతరులకు సిఫార్సు చేస్తామని చెప్పారన్నారు. ఏషియన్ పెయింట్స్ దృష్టిలో ఇది కేవలం స్కిల్ డెవలప్‌మెంట్ మాత్రమే కాదని, గౌరవం, విశ్వాసం, అవకాశాల కోసం ఇది ఒక ప్రయాణం అన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

**–తహసీల్దార్ కి మెమోరాండం అందజేసిన (ఏఐకేఎంఎస్ )నాయకులు**



కొత్తగూడ జూన్ 13(వుదయం ప్రతినిధి ): నకిలీ విత్తనాలు అరికట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యాదగిరి యుగేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ కే. రాజుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యాదగిరి యుగంధర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున బహిరంగ మార్కెట్లలోకి నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు వస్తున్నాయి వీటిని అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు బహిరంగ మార్కెట్లలో రైతులకు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని ఎస్సీ ఎస్టీ రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని మిగతా రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేయాలని బ్లాక్ మార్కెట్లను నివారించాలని రైతాంగానికి ఉండబడిన బ్యాంకులలో అప్పులన్నింటిని ఒకేదాపాలో రుణమాఫీ చేయాలని కొత్త రుణాలను సకాలంలో బ్యాంకులవారు ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కొత్త రుణాలను ఇవ్వాలని వ్యవసాయ అధికారులు మట్టి పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పంట మార్పిడి గురించి వాతావరణ మార్పుల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోడురైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతుబంధు, రైతుభీమా, ప్రధానమంత్రి ఫసల్ భీమా, అన్ని రకాల పంటలకు ఎం. ఎస్. స్వామినాథన్ కమీషన్ సిఫారసు మేరకు సి 2 ధరల కల్పించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పటిష్ఠంగా నిర్మాణాలు చేపట్టాలని, 60 సంవత్సరాలు దాటిన రైతులందరికీ నెలకు రూ. 25,000/-లు పెన్షన్ ఇవ్వాలని కొత్తగూడ మండల కార్యవర్గం తరపున తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇఫ్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి సురేందర్,పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్,(ఏ ఐ కె ఎం ఎస్ )మండల నాయకులు మద్దెల వెంకటేష్, పిఓడబ్ల్యూ మండల నాయకులు గట్టి లలిత, మద్దెల విజయ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నాగేంద్ర.



పరకాల జూన్టి 13 (వుదయం ప్రతినిధి): డబ్ల్యూజేఎఫ్ అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా గూడెల్లి నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా మహాసభల్లో నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు నాగేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నాగేంద్రకు అభినందనలు తెలియజేశారు.

## శిథిలావస్థలో పశు వైద్యశాల

వేములవాడ, జూన్ 13(వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పశు వైద్యశాల కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. అభివృద్ధి చెందుతున్న పట్టణంలో నూతన పశు వైద్యశాల కార్యాలయం ఉండాలని పాడి రైతులు కోరుతున్నారు. కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రమైన వాతావరణం దర్శనమిస్తుంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకోవాలని స్థానిక పాడి రైతులు కోరారు.

## టీపీసీసీ కార్యదర్శికి కొనసాగుతున్న శుభాకాంక్షల వెల్లువ

సంగారెడ్డి, జూన్ 13(వుదయం ప్రతినిధి): టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్ గుప్తాను సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని ఆయన ఆఫీస్ వద్ద ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. తోపాజి అనంత కిషన్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణీ...

**మాజీ ఎంపిటిసి సభ్యురాలు కథలాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్**



కోరుట్ల జూన్ 13 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో గల ఈఎం శ్రీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోతార మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ నువ్విచ్చేసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు పాఠశాలలో పిల్లల నమోదు పెరిగినందున పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం వారి కోసం అందించే వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ లావణ్య ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు రాజ్ కుమార్ కిష్టయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ టి ఓ అందుబాటులో లేక పెండింగ్లో బిల్లులు




జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వృదయం ప్రతినిధి) మహాదేవపూర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్ టి ఓ అందుబాటులో లేక బిల్లులన్నీ పెండింగ్లో ఉంటున్నాయని డి టి ఎఫ్,మహాదేవపూర్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి మడక మధు, కొత్తపల్లి సారంగపాణి ఆరోపిస్తూ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో పూర్తి కాలపు ఎస్ టి ఓ లేకపోవడం వల్ల ఐదు మండలాల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురికావడం జరుగుతుందని పేర్కొన్నారు ప్రస్తుతం ఉన్న అధికారి ఆఫీసులో అందుబాటులో ఉండడం లేదని డిటిఎఫ్ మండల శాఖ పక్షాన ఫోన్ చేసినప్పుడు కూడా అందుబాటులోకి రావడం లేదని ఆరోపించారు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఎన్నో రకాల బిల్స్ రోజుల తరబడి పెండింగ్లో ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని వాపోయారు పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయక పోవడం వలన ఆర్థికంగా ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మహాదేవపూర్ సబ్ ట్రెజరీ కార్యాలయానికి పూర్తి కాలపు అధికారిని నియమించాలని పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో డి టి ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# నిదానపురం పాఠశాల విద్యార్థులకు 20వేల రూపాయల బ్యాగులు, పెన్నులు పంపిణీ.



మధిర జూన్ 13 (వృదయం ప్రతినిధి) మధిర మండలం నిదానపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 50 మంది విద్యార్థులకు 20 వేల రూపాయలు విలువచేసే స్కూల్ బ్యాగ్లు, పలకలు, పెన్స్, పెన్సిల్స్, ఎరెనర్స్, క్రేయాన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యదేవర శివరామకృష్ణ ఆర్థిక సహాయంతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తూమాటి కృష్ణారెడ్డి,దోరెడ్ల కవిత వాలంటీర్ షేక్ అమీరున్నిసా బేగం పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో అందించే ఉచిత సౌకర్యాలు ఉపయోగించుకొని విద్యార్థులు మన గ్రామంలోని పాఠశాలలో చేర్పి%శీ%చాలని విజ్ఞప్తి చేశారు.

# ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలని లబ్ధిదారులకు అందజేసి ముగ్గులకు భూమి పూజలు చేసిన.

## వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ.




పర్వతగిరి, జూన్ 13 ( వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పట్టాలను మంజూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారులకు అందజేసి, ముగ్గులు పోసినారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రతి పేదవాడికి ఉండడానికి ఇల్లు నిర్మించే కార్యక్రమం శ్రీకారం చుట్టింది ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల హామీ పథకాలను ప్రజలకు చేరే విధంగా నిరంతర ప్రక్రియలు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వం రెండు పర్యాయాల కాలంలో ఏ ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేకపోయింది ఈ ప్రభుత్వానికి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, దుప్పెల్లి ఏలియా, గుంటి కుమారస్వామి, మైదం బుచ్చిమలు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 'బడి బాట'

## -విద్యార్థులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అక్షరాభ్యాసం



కొత్తగూడ జూన్ 13(వృదయం ప్రతినిధి ):మండలంలోని ఎంపీ యూ పి ఎస్ కొత్తగూడ పాఠశాలలో బడి బాట' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరిగింది. విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి బలమైన పునాది వేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించి, వారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి 'బడి బాట'లో భాగస్వాములవ్వాలి'' అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, బాలల భవిష్యత్తుకు అవి ఎంతగానో తోడ్పడతాయని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచినటువంటి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారిని అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి మాట్లాడుతూ, "ప్రతి పాఠశాల నూతన విద్యా రంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు బలమైన పునాది వేయాలి" అని ఉద్ఘాటించారు. అధికారులు సమష్టిగా, సమన్వయంతో పనిచేసి విద్యా నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి,ఆర్డీవో కృష్ణవేణి,ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మి నారాయణ,రమాదేవి,ఎంపియూ పి ఎస్ కొత్తగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయ బృందం, ఎం ఆర్ సీ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అభ్యసనం పట్ల స్ఫూర్తిని నింపింది. తల్లిదండ్రుల అశేష భాగస్వామ్యం, సమగ్ర అధికారుల సమన్వయం ఈ 'బడి బాట' కార్యక్రమానికి సరికొత్త వెలుగును అందించాయి.

# మధిర మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించిన వైద్యులు



మధిర జూన్ 13 (వృదయం ప్రతినిధి) 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, దెందుకూరు పీహెచ్ సి డాక్టర్ పృథ్వీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కి హెల్త్ క్యాంప్ నిర్వహించి పలు రక్త పరీక్షలు, బిపి మరియు షుగర్ టెస్ట్ లు చేయడం జరిగినది. ఈ క్యాంప్ లో డాక్టర్ దివ్య శృతి, సిహెచ్ఓ వి.వి.రావు, హెచ్ ఈ ఓ గోవింద్, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి, లంక కొండయ్య,ఏఎన్ఎం లు విజయకుమారి, విజయలక్ష్మి, ఆశ వర్కర్ లు, వార్డు ఆఫీసర్ లు, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...**

**గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...**

**సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పని తీరు భేష్...**



జగిత్యాల జూన్ 13 (వృదయం ప్రతినిధి) ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చునన్నారు నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పని తీరు బేష్ ఉందన్నారు ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేపట్టారు పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదే విధంగా ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు రికార్డ్ రూమ్ రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు ముందుగా 1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతార నేరెళ్ల మధ్య దారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు ఈకార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్ఐ లు దత్తాద్రి సదకర్ కుమారస్వామి సుధీర్ రావు సిబ్బంది పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

## -విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## -ప్రతి మహిళ స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలలో సభ్యురాలుగా చేరాలి

## -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క




కొత్తగూడ జూన్ 13(వృదయం ప్రతినిధి ): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ తదితర కార్యక్రమాల నిమిత్తం లిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగాలి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు. గత 10 సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించే పథకం ఎవరు ప్రవేశపెట్టలేదని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు. ఇప్పటికే మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామ ఐక్య సంఘాలకు మహిళ పొదుపు సంఘాలకు బస్సు రుణాలు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మంజూరు, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ కోసం మహిళల సంఘాలకు జతకు 75 రూపాయల చొప్పున అందించి అటు వారి ఆర్థిక అభివృద్ధి ఇటు పిల్లలకు లిచదువునులి అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు నిర్మాణం ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాకు మరిన్ని కలిపి రావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ప్రతి అంగన్వాడి కేంద్రానికి పౌష్టిక ఆహారం అందిస్తూ ఎగ్గు బిర్యానీ నూతన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు అత్యధిక శాతం పెంచిన ప్రభుత్వం మనదే అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజ్ , పాకాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాల కొత్తగూడం గంగారం వరకు సాగు నీరును ఇవ్వడం కోసం ప్రత్యేక కార్యచరణ చురుకుగా కొనసాగుతుందని తెలిపారు. అంతకుముందు మండలంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గోవిందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. బోయిని రజిత- శ్రీను, దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గ పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఒ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్, గంగారం కొత్తగూడా మండలాల తహసిల్దారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ జూన్ 13(వృదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీ, రెవెన్యూ ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్. డి. ఓ. రాంచందర్ సిబ్బంది రాజకీయ పార్టీ ప్రతి నిధులు సుదర్శన్ రెడ్డి, మనివర్ధన్, వెంకట్రాంరెడ్డి, వెంకటయ్య, మొహమ్మద్ అబ్దుల్ తదితరులు ఉన్నారు.

# కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులకు యోగ పై అవగాహన కల్పించిన ఆయుర్వేద వైద్య సిబ్బంది




మధిర జూన్ 13 (వృదయం ప్రతినిధి) అంబారుపేట పలగాని వెంచర్ లో 11వ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం లో భాగంగా శుక్రవారం రోజు మధిర కలయిక వాకర్స్ క్లబ్ వారిని కలసి వారికి యోగ పై అవగాహన కలిగించడం జరిగినది. ఈనెల 21వ తేదీన జరుగు యోగ ఇంటర్నేషనల్ కార్యక్రమానికి కలయిక వాకర్స్ సభ్యులు అందర్నీ ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు, డాక్టర్ కొండల రావు రిటైర్డ్ సీనియర్ సివిల్ సర్జన్ పాల్గొని వారి యొక్క సందేశాలు ఇవ్వటం జరిగింది. అదే కాకుండా వాకర్ క్లబ్ సభ్యులందరూ వారి యొక్క అభిప్రాయాలు యోగ గురించి తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల మదిర వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. డాక్టర్ వెంకట్ లాల్ కందుల రాంబాబు ఎస్డి ఆన్సర్ గణేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు

# ఉచితంగా వైద్య శిబిరం...

**ఒక మార్పు అభివృద్ధికి మలుపు... 100 రోజుల ప్రణాళిక...**



మెట్ పల్లి జూన్ 13 (వృదయం విలేఖరి) మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలోని మోప్ మా బిల్డింగ్ లో మహిళా సంఘ సభ్యులకు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృశ్య ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు ఇట్టి హెల్త్ క్యాంపును మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పర్యవేక్షించగా వైద్య సిబ్బంది మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు అనంతరం కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజల తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ సౌకర్యాలను సద్వినీ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు ఇట్టి ఉచిత హెల్త్ క్యాంప్ లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఇట్టి హెల్త్ క్యాంపులో సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు మధుమేహం వడ్డీ వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించారు అన్ని రకాల రక్త పరీక్షలు రక్తహీనత కొలస్ట్రాల్ మూత్రపిండాల పనితీరు కాలేయ పనితీరుతో పాటు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులను గుర్తించడానికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి డాక్టర్ అంజిత్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు టీఎంసీ సోమిరెడ్డి శివ ముజీబ్ మహిళా సంఘ సభ్యులు పారిశుధ్య మహిళా కార్మికులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి వివేక్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 13 (వృదయం ప్రతినిధి) రాష్ట్ర మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

లు శుక్రవారం హైదరాబాదులోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందజేశారు

# రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికుల్లాగా పని చేయాలి..



రాయపర్తి జూన్ 13 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తలందరూ అవలంబించవలసిన వ్యూహాలపై శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి కలిసి సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు,ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు,ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల కోఆర్డినేటర్స్ పులివెందుల యాదగిరి పెండ్లి మహేందర్ రెడ్డి, నంగునూరు అశోక్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, ప్రధాన కార్యదర్శి సోడుపు శ్రీనివాస్, మండల నాయకులు,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గట్టు మురళీధర్ రావు**



బెల్లంపల్లి, జూన్13 (వుదయం ప్రతినిది)గత కాలంగా రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు పెండింగ్‌లో ఉన్న వాటి సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు తహశీల్దార్ జ్యోస్న తో కలిసి తాండూరు మండలం లోని గంపలపల్లి లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండారైతులు తమ భూముల సమస్యల కోసం అర్జీలను సమర్పించినట్లయితే వాటిని అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఏజజొద్దీన్, కార్యదర్శి కల్పన, రాజేశ్వరి పద్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ ను కలిసిన మంత్రి అడ్లూరి

-మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి హర్షణీయం



ధర్మపురి జూన్ 13(వుదయం విలేకరి):అఖిలభారత కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ, కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా సామాజిక న్యాయాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆచరణ సాధ్యం చేస్తూ మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించడం హర్షనీ యమని సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తనకు మంత్రి పదవి కేటాయించడం తో సీఎం రేవంత్ రెడ్డి కార్యాల యంలో మంత్రి అడ్లూరి, మంత్రుల జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రిష్ణాపూర్ పాఠశాలలో అక్షరాభ్యాసం

మెదక్, జూన్ 13వుదయం ప్రతినిధి): క్రిష్ణాపూర్ మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. బాడీడు పిల్లలు అందరూ కూడా నాణ్యమైన విద్యకోసం ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి జగన్ మోహన్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

దేవరకద్ర, జూన్ 13వుదయం ప్రతినిధి):దేవరకద్ర నియోజకవర్గం బలుసుపల్లిలో శుక్రవారం చదువుల తల్లి సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బలుసుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట చంద్రమౌళి, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ విజయ్ కుమార్, స్కూల్ టీచర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్స్, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో పండ్ల చెట్లను నాటాలి

జన్నారం,జూన్ 13(వుదయం విలేకరి) అడవుల్లో పండ్ల చెట్లను పెంచాలని జన్నారం మండలం అభివృద్ధి కమిటీ కన్వీనర్ కొండయ్య అన్నారు. జూలై మాసంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జన్నారం అటవీ డివిజన్ ప్రాంతంలో సీతాఫల్, మామిడి, జామ, ఉసిరి తదితర పండ్ల చెట్లను నాటడం ద్వారా రోడ్డుపై సంచరిస్తూ ఆహారం కొరకు వచ్చి పోయే వాహనదారుల వెంటబడి దీనంగా ఆహారం కొరకు నోరు తెరుచుకొని ఎదురుచూస్తున్న గ్రామాల్లో ఇండ్లలోకి చొరబడి మనుషులను గాయపరచడం కూరగాయల పండ్ల తోటలపై ఆహారం కొరకు ఎగబడి ప్రజలను నానా ఇబ్బందుల కు గురి చేస్తున్న కోతుల ను దారి మరల్చి అడవిలోకి పంపడానికై అడవిలో వాటికి ఆహారం లభించటానికి ఇలాంటి చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టాలని కోరారు.

# తపస్ బడిబాట విస్తృత ప్రచారం



నారాయణపేట టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రచార రథం ద్వారా నారాయణపేట మండలంలోని కోటకొండ తిరుమలాపురం, అభంగాపురం, బండగొండ విస్తృతంగా బడిబాట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ మన అందరి లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచడమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్, తపస్ నాయకులు శ్రీనివాస్,రమణ, అంబర్నాథ్, చంద్రకాంత్, సాయి కిరణ్,,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరా



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)
ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే. శుక్రవారం తాసిల్దార్ ఇమ్మానుయేలు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హౌసింగ్ అధికారి సూచనల మేరకు ప్రతి లబ్ధిదారుడికి సరిపడ ఇసుక అందించనున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పేదలకు ఇసుక భారంగా మారుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికి లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సిఐ రాజేష్ నాయక్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టినరోజు వేడుకలు



మెట్ పల్లి జూన్ 13 (వుదయం విలేఖరి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు ముత్యాల రమేష్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ ఎండి అఫ్రోజ్ బాశెట్టి హరీష్ విజయసాగర్ సభ్యులు బొల్లం రాజు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అభిద్ ఓంకార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి



జన్నారం, జూన్ 13(వుదయం విలేకరి) ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ఏఈఓ త్రిసంధ్య అన్నారు. ప్రకృతి ద్వారా వ్యవసాయం చేయుటకు గాను వ్యవసాయ అధికారులు జన్నారం మండలంలోని ధర్మారం గ్రామాన్ని ఎంపిక చేశారు. గ్రామంలో రైతుల వ్యవసాయ భూముల నుండి మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి భూసారం పెంచే సేంద్రియ ఎరువుల వాడాలని పశుసంపద కలిగిన పచ్చి రొట్ట వేసే రైతులతో పాటు ఇతర రైతులు ఈ పథకానికి అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ముథోల్, జూన్ 13వుదయం ప్రతినిధి): జన్నారం మండల కేంద్రంలోని వ్యాపారులు దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మంచిర్యాల డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి సూచించారు. శుక్రవారం జన్నారంలోని అంగడి బజార్ ప్రాంతంలో ఆమె పర్యటించి వ్యాపారులతో మాట్లాడారు. చెత్తను బయట పడవేయవద్దని, పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని ఆమె సూచించారు. పంచాయతీకి అన్ని పన్నులు కూడా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ జలంధర్, ఈవో రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడేది సిపిఐ ఎర్రజేండానే సిపిఐ జిల్లా నాలుగవ మహాసభల

ఆహ్వాన సంఘం సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.





హుస్నాబాద్ జూన్ 13వుదయం ప్రతినిధి): దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ ఒక్కటేనని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ 4వ జిల్లా మహాసభల జయప్రదం కోసం అహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. మహాసభ ఈ నెల 27న జరగనున్నది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ ప్రజలకోసం అలుపెరుగని ,రాజీలేని పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసిన ఘన చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు. దేశంలో బిజెపి పాలన మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని,ఆపరేషన్ కగార్ పేరుతో అడవులను జల్లెడపడుతూ,ఆదివాసీలను చిత్ర హింసలు పెడుతూ,రాజ్యాంగ బద్దంగా ప్రజలకు అందాల్సిన ఫలాలు అందడంలేని, విద్యా,వైద్యం, అడవుల్లో ఉండే ఖనిజ సంపద,దున్నే వానికే భూమి ఇవ్వాలని దేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న మావోయిస్టులను భారత సైన్యంతో మన దేశ పౌరులను అతికిరాతకంగా చంపడమేమిటని చాడ వెంకటరెడ్డి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాలను ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ వెంటనే ఆపివేయాలని లేకుంటే ప్రజలతో దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతదని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారుఅనంతరం సిపిఐ జిల్లా మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,అహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శిగా హుస్నాబాద్ మండలం కార్యదర్శి గడిపె మల్లేశ్,ఉపాధ్యక్షులుగా జాగీర్ సత్య నారాయణ,పోతిరెడ్డి వెంకటరెడ్డి,కిష్టపురం లక్ష్మణ్,కనుకుట్ల శంకర్,యెడల వనేష్,అందే అశోక్,బట్టు దయానంద్ రెడ్డి, కోశాధికారిగా ఎగ్గోజు సుదర్శన్ చారి లతో ఆహ్వాన సంఘం వేయడం జరిగింది హుస్నాబాద్ మండల సిపిఐ కార్యదర్శిగా గడిపె మల్లేశ్ ఏకగ్రీవంగా ఎన్నికమండలంలో నిరంతరం ప్రజ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా పనిచేస్తున్న హుస్నాబాద్ కు చెందిన గడిపె మల్లేశ్ ను మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ సమక్షంలో మండల కార్యదర్శిగా గడిపె మల్లేశ్ ను సహాయ కార్యదర్శిగా పోదిల కుమారస్వామి,గూడ పద్మ, కోశాధికారిగా ఐలేని సంజీవరెడ్డిలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుస్నాబాద్ పట్టణ శాఖ కార్యదర్శిగా ఎగ్గోజు సుదర్శన్ చారి,సహాయ కార్యదర్శులుగా జనగాం రాజ్ కుమార్,రోళ్ళ భాగ్యలక్ష్మి కోశాధికారిగా ఐలేని మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# 58 సార్లు రక్తదానం చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కుంచం కృష్ణారావు



మధిర జూన్ 13 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు (బి పాజిటివ్)ఇప్పటివరకు 58 సార్లు రక్తదానం చేసి బ్లడ్ డోనర్ గా పేరు పొందారు. ప్రతి సేవా కార్యక్రమంలో ముందుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎక్కడ బ్లడ్ డొనేట్ చేయాలన్న ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అక్కడకి వెళ్లి డొనేట్ చేసి వచ్చేవాడు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సుదూర ప్రాంతాలకు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు పట్టణాలకు వెళ్లి కూడా రక్తదానం చేసి పలువురి తో ప్రశంసలు అందుకున్నారు. జూన్ 2023లో టిజిఎస్ఆర్టిసి బ్లడ్ డొనేషన్ క్యాంపులో కూడా పాల్గొని రక్తదానం చేసి కుంచం కృష్ణారావు సర్టిఫికెట్ పొందారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా కుంచం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడిన వారవుతామన్నారు. ఎవరికైనా బి పాజిటివ్ రక్తం అవసరం అయితే ఇవ్వడానికి ముందు ఉంటానన్నారు

# నియోజకవర్గంలో ఎవరైనా కాంగ్రెస్ పార్టీతోనే ఎదిగారు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు**

జయశంకర్ భూపాలపల్లి జూన్ 13(వుదయం ప్రతినిధి) మంథని నియోజకవర్గం లో రాజకీయంగా ఎదిగిన వారెవరైనా కాంగ్రెస్ పార్టీతోనే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ మూలానే ఈ స్థాయికి చేరానని కాంగ్రెస్ పార్టీ తనేను ఎన్నడూ విస్మరించలేదని పార్టీలో తనకు అత్యున్నత స్థానంతో పాటు సరైన గుర్తింపు లభించిందని తెలిపారు. పుట్ట మధు కాంగ్రెస్ నాయకులపై కపట ప్రేమ నాటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్యాయం జరిగిందని అర్థంలేని ఆరోపణలు చేయడం కేవలం తన ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే అని తెలిపారు. నియోజకవర్గంలో తన ఉనికిని చాటుకోవడానికి తప్పుడు ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ నాయకులపై కపట ప్రేమ నటిస్తున్నాడని ఆయన అన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు తనను గుర్తించి తనకు 1984 సంవత్సరంలోనే కాంగ్రెస్ పార్టీ సమితి కోఆప్షన్ సభ్యునిగా,జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో అవకాశం కల్పించారని తెలిపారు , కాంగ్రెస్ పార్టీ తనకు రెండుసార్లు మహాదేవపూర్ గ్రామ సర్పంచిగా, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ వల్లనే వచ్చాయని,ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి సైతం ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు తనకు ఇప్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాను సీనియర్ నాయకునిగా గుర్తింపు ఉందని అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు తనను గుర్తిస్తు, ఉన్నతమైన స్థానం ఇస్తున్నారని,పార్టీలో తనకు సముచితమైన న్యాయం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులకు న్యాయం జరగటలేదని పుట్ట మధుకర్ అనడంలో వాస్తవం లేదని ఈ ప్రాంతంలో ప్రతి ఒక్క నాయకునికి సరైన సమయంలో సరైన విధంగా అవకాశం కల్పించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబు దేనిని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఇంతవరకు సముచిత స్థానం ఇస్తున్నారని ప్రశ్నించారు పుట్ట మధుకర్ ఉన్నత పదవిలో ఉంటూనే ఆయన సతీమణి అయిన శైలజకు మంథని మునిసిపల్ చైర్మన్ పదవి ఇప్పించాడని ఆయన ఇతర నాయకులకు ఆ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు, నియోజకవర్గంలో దుద్దిల్ల కుటుంబ సభ్యులు తిరగడం, వారి స్వగ్రామంలో ప్రజలను కలవడంలో తప్పేమిటి అని ,దీన్ని ఓర్చుకోలేని పుట్ట మధుకర్ తన ఉనికికి ఎక్కడ అడ్రస్ లేకుండా పోతుందనే అక్కసుతూనే ఈ విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలు మభ్యపెడుతున్నాడని తెలిపారు తన మాయ మాటలు నమ్మే పరిస్థితిలో మంథని ప్రజలు లేరని మరో మారు ఆయనకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. మంథనిలో శ్రీధర్ బాబు నాయకత్వంలో బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు సరైన న్యాయం జరుగుతుందని, అందుకే బడుగు బలహీన వర్గాలు నియోజక వర్గంలో శ్రీధర్ బాబుకకు అండగా నిలుస్తున్న విషయం మరిచిపోరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న దుద్దిల్ల శీను బాబును విమర్శించడం పుట్ట మధుకు తగదని



అన్నారు. మంథని నియోజకవర్గంలో పాటు పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని కార్యకర్తలకు అండదండగా ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటూ నాయకులకు కార్యకర్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అన్ని వర్గాల వారికి చేయుతనిస్తున్న వ్యక్తిని విమర్శించే స్థాయి పుట్టమదుకు లేదన్నారు కాంగ్రెస్ పార్టీలో శ్రీనుబాబుకు పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమని కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు పుట్ట మధుకులేదని ఆయన దుయ్యబడ్డారు.

# ఆస్పత్రి ఏర్పాటుకు 4 రోజుల డెడ్ లైన్

## ఆందోళన ఉదృతం చేస్తాం
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

నారాయణపేట టౌన్ జూన్ 13(వుదయం ప్రతినిధి) నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే యధాస్థానంలో ప్రారంభించాలని,ఆస్పత్రి తరలింపులో భారీ కుంభకోణం ఉందని వెంటనే విచారణ జరపాలని అందుకు 4 రోజుల డెడ్ లైన్ ఇస్తున్నామని లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయనతో పాటు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ నిరసిస్తూ వెంటనే యధాస్థానంలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి నాయకులు 24 గంటల నిరాహార దీక్షను చేపట్టారు.అంతకు ముందు పళ్ల హనుమాన్ దేవాలయం నుంచి భారీ ర్యాలీగా వచ్చి సత్యనారాయణ స్వామి చౌరస్తాలో దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు వికారాబాద్ జిల్లా ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిని తరలించడం తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటిరాజకీయం లేదని అన్నారు.జిల్లా కేంద్రం లో ఉన్న ఆస్పత్రిని తరలించి నప్పుదు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నిం చారు.దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రు లకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారనిఅన్నారు.అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కానీ జిల్లా ఆస్పత్రిని తరలించడంలో అనుమానాలు ఉన్నాయని పెద్ద






ఎత్తున కుంభకోణం జరిగిందనీ దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.పట్టణంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసంకాదన్నారు.ముందు ప్రత్యామ్నాయం చూపి ఆస్పత్రిని తరలించాల్సి ఉందన్నారు జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి ఆస్పత్రిని తరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నద ని విమర్శించారు.సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖాన లు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేసిందనీ విమర్శిం చారు.జిల్లా ఆస్పత్రికి బిజెపి వ్యతిరేకం కాదని అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని అన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సి ఎం వచ్చిన కనీసం అర కిలో మీటర్ రోడ్డు వేయక పోవడం విడ్డూరంగాఉందన్నారు.అలాంటి కాలేజీలో జిల్లా ఆస్ప త్రి ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి వైద్యంఅందించాలని అనుకుంటున్నారని ప్రశ్నించా రు.సి ఎం.రేవంత్ రెడ్డి ఎన్నికల వెళ్ళ కొడంగల్ ,నారాయణపేట రెండు నియోజకర్గాలు రెండు కళ్ళు అని చెప్పి ఇప్పుడు నారాయణపేట కంటిని మూసేసుకున్నారని విమర్శించారు.కొడంగల్ కు మాత్రం విద్యాసంస్థలు,ప్రతి గ్రామానికి రోడ్లు వస్తున్నాయి కానీ నారాయణపేట కు వచ్చిన విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న యని అన్నారు. సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కేంద్రం కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్నా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.పట్టణంలో ఆస్పత్రి ఉన్నపుడు రోజుకు వంద వరకు కాన్పులు అవుతుంటే నేడు 5 కాన్పులు జరగడం లేదని అన్నారు. అలాగే ఓ పి రోగులు ఇక్కడ 5,6 వందల మంది ఉంటే అక్కడ వంద మందికి దాటడం లేదన్నారు రోడ్డు సౌకర్యం లేక విద్యుత్ దీపా లు లేక రోగులు అవస్థలు పడి వైద్యం కోసం వెళ్లాల్సి వస్తున్న దని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది వర్షాకాలం కావడంతో రోగులు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదనీ అన్నా రు.ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు దారి మళ్లిస్తున్నారనీఅన్నారు.గుడ్డిగా ఆస్పత్రిని తరలించడం సరికాదని అన్నారు.వెంటనే జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రినీ ఏర్పాటు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య చికిత్సల కు,గర్భిణీలకు స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, చిన్న పిల్లలకు వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా ఆస్పత్రికి 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఉండాలనీ,జిల్లా కేంద్రంలో వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.దీక్షకు వివిధ కుల సంఘాలు,వి ఎచ్ పి,భజరంగ్ దళ్ ,వివిధ వర్గాల ప్రజలు సంఘభావం తెలిపారు.ఈ దీక్షలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కెంచే శ్రీనివాసులు,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,కార్తిక్ ,రాఘవేంద్ర,రఘు,కార్తిక్,శ్రీనివాస్ కూర్చోగా కార్యక్రమంలో మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,మండల అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న,వివిధ మండలాల నాయకులు ,మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# అభయారణ్యంలో పర్యటించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు



జన్నారం, జూన్ 13(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యాన్ని ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు.శుక్రవారం రోజున ఉదయం 2024 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ట్రైనీ అధికారులు తెలంగాణ దర్శన్ కార్యక్రమంలో భాగంగా సఫారీ వాహనంలో గొండుగూడ, బైసన్ కుంట ప్రాంతాలను సందర్శించారు.వారు రెండు రోజుల పాటు అభయారణ్యంలోని వివిధ ప్రాంతాలను సందర్శించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.వారికి స్థానిక అటవీ అధికారులు కవ్వాల్ అభయారణ్యం గురించి పలు విషయాలను వివరించారు.వారి వెంట ఎఫ్ బి ఓ లాల్ బాయి, ఆర్ఐ గంగరాజా, అటవీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్



జన్నారం, జూన్ 13(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కిస్టాపూర్ గ్రామంలో చిన్నారులకు నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గ్రామంలోని దేవాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ మంచి భవిష్యత్తుకు పునాది ప్రభుత్వ పాఠశాలలని,తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షర అభ్యాసం...

### జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము

కోరుట్ల జూన్ 13 (వుదయం ప్రతినిధి) బడిబాటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుచున్న వివిధ కార్యక్రమాల అమలులో శుక్రవారం తేదీ 13 6 2025 జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షర అభ్యాసం ఉన్నత పాఠశాలల్లో బాలసభలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము మల్లాపూర్ మండలంలోని హుసేన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా నమోదైన (16) మంది విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించి వారందరికీ పలకలు అందజేశారు ఈ సందర్భంగా హాజరైన తలిదండ్రులతో మాట్లాడుతూ ఇట్టి పిల్లలందరినీ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తప్పనిసరిగా పిల్లలను ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు అనంతరం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడి లేని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని వచ్చిన తల్లిదండ్రులకు తెలిపారు తర్వాత మండలంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు నిర్వాహకులకు మెనూ ప్రకారంగా శిక్షణ తీసుకున్న ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని సూచించారు ఉన్నత పాఠశాల మొగిలిపేట లో జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను అభినందించారు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు ఆ



సందర్భంలో నమోదు కోసం వచ్చిన విద్యార్థికి అడ్మిషన్ అందించి ఆరోజు ఈరోజు అని చూడకుండా వెంటనే పాఠశాలల్లో నమోదు చేయునట్లు చూడగలరని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము తో పాటు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదలే లక్ష్యం

### జిల్లా విద్యాధికారి యాదయ్య



లక్షెట్టిపేట, జూన్ 12 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచే దిశ గా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీని కోసం నాణ్యమైనవిద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. విద్యార్థులకు పరిశుభ్రత, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు. అనంతరం ఒకటవ తరగతి లో ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి చౌదరి, మండల విద్యాధికారి జి. శైలజ, ఉపాధ్యాయుడు పింగిలి వేణుగోపాల్, విజయ, నడిమెట్ల రాణి, అంగన్వాడి టీచర్ శంకరమ్మ పాల్గొన్నారు


# యోగ తో మానసిక ఒత్తిడి దూరం




రాయపర్తి జూన్ 13 (వుదయం ప్రతినిధి):యోగాతో మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చని ఆయుష్ డాక్టర్ కొండూరి రవి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యువతకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ తోనే నిద్రలేమి,మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చని తెలిపారు.మానసిక,శారీరక ప్రశాంతతకు యోగాసనాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ కల్పన,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

పెద్దవంగర, జూన్ 13 (వుదయం ప్రతినిధి ):మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, పెద్దవంగర గ్రామాల్లోని పలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల షాపులను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి గుగులో స్వామి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్స్, స్టాక్ బోర్డు, ధరల పట్టిక, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, పలు రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ.. లైసెన్స్‌లు, స్టాక్ బోర్డు, ధరల పట్టికలు ప్రతి షాపులో ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. రైతులకు సంతకం చేసిన బిల్లులను ఇవ్వాలని, కాలపరిమితి దాటిన సరుకులను ఉంచరాదని సూచించారు. ఎరువులు, విత్తన నిల్వలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. విత్తనాలకు ఇన్వాయిస్ కాపీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లైసెన్స్ లేకుండా విక్రయించరాదన్నారు. లూజ్ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. నిబంధనలను పాటించని వారిపై శాఖ పరమైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఈవోలు పాల్గొన్నారు.



# సగర సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల మంజూరు



వెల్దండ జూన్ 13 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్ప గండ్ల గ్రామానికి చెందిన సగర సంఘం నాయకు లు శుక్రవారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లను రాష్ట్ర సచివాలయంలో కలిసి సగర సంఘం భవ న నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.వెంటనే మంత్రి జూపల్లి,ఎమ్మెల్యే కసి రెడ్డి లు సగర సంఘం భవ న నిర్మా ణానికి 10 లక్షల నిధులను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ అందజేశారు.

సగర సంఘం అధ్యక్షులు సంద వెంకటేష్ సాగర్ నాయకులు శ్రీనివాస్ సాగర్ వెంకటేష్ రాజు శ్రీనివాస్ చెన్నయ్య వెంకటేష్ రామకృష్ణ దినేష్ సాగర్ తదిత రులు పాల్గొ న్నారు. నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

# బోర్లంలో పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ

బాన్సువాడ, జూన్ 13వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో శుక్రవారం ఉన్నత పాఠశాలలో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కమటాల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డిలు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పద్మ శ్రీనివాస్, నరసింహచారి, అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలే మన అభివృద్ధికి పునాదులు:

షాద్‌నగర్, జూన్ 13వుదయం ప్రతినిధి): మంచి పుస్తకాలు మన ఆలోచన పరిధిని పెంచుతాయని, మంచి ఆలోచనలు కలిగిస్తాయని, మంచి ఆలోచనలు సమాజంపై మంచి ప్రభావాన్ని చూపుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రేడ్ వన్ గ్రంథాలయ శాఖకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా రూ. 25వేల విలువైన అవసరమైన పుస్తకాలను గ్రంథాలయానికి ఉచితంగా అందజేశారు.

# శేరిలింగంపల్లిలో భారీ వర్షం

శేరిలింగంపల్లి, జూన్ 13వుదయం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గల మియాపూర్, మదీనాగూడ, దీప్తిశ్రీ నగర్, చందానగర్, లింగంపల్లి, అశోక్ నగర్, బీరంగూడ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం 1 గంట నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



సూర్యాపేట జూన్ 13వుదయం (ప్రతినిధి): దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ , హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో నూతనంగా విద్యార్థులు చేరేలా చూడాలని సూచించారు.ప్రాథమిక పాఠశాల నుండి ఐదో తరగతి అయిపోయిన విద్యార్థులను వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతిలో చేర్పించే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న షేక్ ఉమేజా,షేక్ హైరసభ లకు అక్షరభాస్యం చేపించి ఆంగ్లంలో ఏ బి సి డి లు రాపిచ్చారు.ప్రాథమిక స్థాయి నుండే మంచిగా చదువుకోని ఉన్నత స్థానాలకి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ ఎస్ ఇంచార్జి హెడ్ మాస్టర్ కవిత, ఉపాధ్యాయులు వెంకట నర్సమ్మ,ప్రతాప్ కుమార్, రాజు,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు [illegible] బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పర్యటించిన డిఎల్పిఓ



జన్నారం, జూన్ 13(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున మంచిర్యాల డివిజనల్ పంచాయతీ అధికారి [illegible] పర్యటించారు.గ్రామపంచాయతీ లోని పలు రికార్డులను తనిఖీ చేశారు.పట్టణంలో గల నర్సరీని పరిశీలించి మొక్కలను కాపాడాలని సూచించారు.అదేవిధంగా స్థానిక అంగడి బజార్ ప్రాంతంలో పర్యటించిన ఆమె చెత్తను బయట పడేయవద్దని పంచాయతీ కార్మికులకు ఇవ్వాలని పలువురు వ్యాపారస్తులకు సూచించారు. వ్యాపారస్తులందరూ తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ జలంధర్, ఈవో రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.




# బిజినెస్



## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు..

బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది.

జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది.

ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.







## ఐటీ రిటర్న్ దాఖలు చేయలేదా?

దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడించడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది. అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు.

## 1.80 లక్షల మోసపూరిత లింక్‌లను బ్లాక్ చేసిన ఎయిర్‌టెల్..

భారతదేశంలోని అత్యంత డిజిటల్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ స్థానం పొందడంతో, దాని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆన్‌లైన్ మోసాల ముప్పు పెరిగింది. మోసగాళ్ళు ఫిషింగ్ లింక్‌లు, నకిలీ డెలివరీలు, నకిలీ బ్యాంకింగ్ హెచ్చరికల ద్వారా వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి కస్టమర్‌లను రక్షించే లక్ష్యంలో గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా మోసాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తోంది. ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో భాగంగా ఎయిర్‌టెల్ 180,000 కంటే ఎక్కువ హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 5.4 మిలియన్లకు పైగా వినియోగదారులను రక్షించింది. దాని అధునాతన మోస-గుర్తింపు వ్యవస్థను ప్రారంభించిన కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనతను సాధించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. అయితే పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి తెలంగాణలోని వినియోగదారులను రక్షించే వ్యవస్థలో తాము గణనీయమైన పురోగతి సాధించామని ఎయిర్ టెల్ ప్రకటించింది. అన్ని ఎయిర్‌టెల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లకు స్వయంచాలకంగా ప్రారంభించిన ఈ అధునాతన వ్యవస్థ SMS, WhatsApp, టెలిగ్రామ్, Facebook, Instagram, E-mail, ఇతర బ్రౌజర్‌లలో లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుంది. ఇది ప్రతిరోజూ 1 బిలియన్ URL లను పరిశీలించడానికి రియల్-టైమ్‌లో మేధస్సును ఉపయోగించుకుంటుంది. అలాగే 100 మిల్లీసెకన్లలోపు హానికరమైన సైట్‌లకు యాక్సెస్‌ను బ్లాక్ చేస్తుంది. మోసగాళ్లు ఇతర లింకులను పంపిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. అలాంటి లింక్‌లను ఎయిర్‌టెల్ గుర్తించి వెంటనే బ్లాక్ అయ్యేలా చర్యలు చేపడుతోంది. ఎయిర్‌టెల్ ఈ సైట్‌ను ప్రమాదకరంగా గుర్తించి బ్లాక్ చేస్తుంది. దీని వల్ల వినియోగదారులు మోసపోకుండా రక్షించేందుకు దోహదపడుతుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ రియల్-టైమ్ ఇంటర్‌సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు బలైపోకుండా నిరోధిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఇఒ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. మా కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం మా అత్యున్నత ప్రాధాన్యత.. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించడానికి అంకితభావంతో ఉన్నాము.. ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మా కస్టమర్ల అత్యవసర అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. AI-ఆధారిత మోస గుర్తింపు వ్యవస్థ చాలా అవసరం. మా పరిష్కారం తెలంగాణలోని కస్టమర్లకు సైబర్ మోసానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుందని, వారు డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను హామీతో నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజి అండ్ డైరెక్టర్, ఐపిఎస్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సైబర్ సెక్యూరిటీ చొరవ మోసాలను పరిష్కరించడానికి దాని ప్రయత్నాలను విస్తృతం చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సైబర్ మోసాలు జరుగకుండా భద్రతా చర్యలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.




## టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం

విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకుస్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయ నున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది.



ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ. 1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ. 1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## అల్పెన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్

అల్పెన్ లిబే ఎక్లెర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం.

ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పెన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పెన్ లిబే ఎక్లెర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది. రూ. 5కి, ఎక్లెర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లెర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పెన్ లిబే ఎక్లెర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లెర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళుంది. యువత, యుక్త వయస్సుకల వారు సమృద్ధియైన, మరింత లీనమయ్యే ట్రీట్స్ ను రోజూవారీ రూపాల్లో కూడా కోరుకుంటున్నారు %-% ఎక్లెర్స్ పాప్ అక్షరాలా అది మాత్రమే. ఇది ఒంపు తిరిగినది కాదు, వారు ఇప్పటికే ఆనందిస్తున్న దానికి సహజమైన అభివృద్ధి," అని గుంజన్ ఖేతన్, డైరెక్టర్ మార్కెటింగ్, పర్ఫెట్టి వాన్ మిల్లే ఇండియా అన్నారు.

## పెట్టుబడిదారులకు శుభవార్త..



భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టి-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్ఓ) వంటి సాధనాల్లో చేస్తారు. వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి. కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదారులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది. తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి. పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడం ఇలా లిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.

# జాతీయం – అంతర్జాతీయం

## మృత్యుంజయుడితో మాట్లాడిన ప్రధాని మోడీ




అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుండి తప్పించుకుని ప్రాణాలతో బయట పడిన వ్యక్తిని ప్రధాని మోడీ కలిశారు. విమాన ప్రమాద బాధితులను పరామర్శించేందుకు ప్రధాని శుక్రవారం అహ్మదాబాద్ కు వెళ్లారు. మొదట సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన ఆయన.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి పరామర్శించారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణిస్తున్నవారిలో అందరూ చనిపోగా.. విశ్వాస్ కుమార్ రమేష్ అనే వ్యక్తి ఒక్కడే ప్రాణాలతో బయటపడిన సంగతి తెలిసిందే. ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని.. అక్కడ చికిత్స పొందుతున్న విశ్వాస్ ను పరామర్శించి అతనితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, ఘనలో ఇప్పటివరకు మృతుల సంఖ్య 297కు చేరుకుంది. విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మరణించినట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. మృతులలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలడంతో మరో 56 మంది మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

## లింగ సమానత్వంలో 131వ ర్యాంక్

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాలలో పురుషులు, మహిళల మధ్య వివిధ రంగాల్లో లింగ సమానత్వం బేరీజు వేసే గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్ 2025లో భారతదేశం 131 స్థానానికి పడిపోయింది. పురుషులు, మహిళలు మధ్య ముఖ్యం గా ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాలు, విద్య, ఆరోగ్యం, మనుగడ, రాజకీయ సాధికారత వం టి రంగాల్లో పొందుతున్న అవకాశాలు, రాణిస్తున్న తీరును బేరీజు వేసేదే గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్. వరల్డ్ ఎకనమిక్ ఫోరం గ్లోబల్ జెండర్ గ్లాప్ రిపోర్ట్ 2025 విడుదల చేసింది. మొత్తం 148 దేశాలలో నిర్వహించిన సర్వేలో భారత్ 131వ స్థానంలో నిలిచింది.
నిరుడుక న్నా రెండు స్థానాలు దిగజారింది. గురువారం విడుదలైన నివేదిక ప్రకారం భారతదేశంలో లింగ సమానత్వ స్కోరు కేవలం 64.1శాతం. దక్షిణాసియాలో అత్యల్పర్యాంక్ సాధించిన దే శాలలో మనదేశం ఒకటి. భారత ఆర్థికవ్యవస్థ పనితీరు మొత్తం మీద 0.3 పాయింట్లు మెరుగుపడినట్లు నివేదిక తెలిపింది. భారతదేశంలో లింగ సమానత్వాన్ని పెంచే కోణాలలో ఒకటి ఆర్థిక భాగస్వామ్యం. అది ప్లస్ 9 శాతం పా యింట్లు మెరుగుపడి 40.7 శాతానికి చేరింది. అంటే ఆదాయంలో సమానత్వం కాస్త మెరుగుపడింది. శ్రామిక శక్తి విషయంలో పురుష లు, మహిళల భాగస్వామ్య రేటు గతసంవత్స రం మాదిరిగానే 45.9 శాతం ఉంది. విద్యా రంగంలో భారతదేశం ఏకంగా 97.1శాతం స్కోర్ సాధించింది. భారతీయ మహిళలు అక్షరాస్యత విషయంలో మెరుగైన శ్రద్ధ కన్పిస్తోంది. ఉన్నత విద్యలోనూ మహిళల వాటా పెరిగింద ని నివేదిక సూచిస్తోంది. శిశుమరణాలు తగ్గా యి.
జననాల్లో లింగ నిష్పత్తి, ఆరోగ్యకరమైన ఆయుర్దాయం మెరుగుపడింది. భారతదేశం ఆరోగ్యం, మనుగడలో అధిక సమానత్వాన్ని నమోదు చేసింది. రాజకీయ సాధికారత విషయంలో భారతదేశంలో సమానత్వం స్వల్పం గా తగ్గింది. పార్లమెంటులో మహిళల ప్రాతిని ధ్యం 2025లో 14.7 శాతం నుంచి 13.8 శా తానికి పడిపోయింది. ముఖ్యంగా భారతదేశం ఇండెక్స్ దిగజారడానికి ఇదో కారణం.మంత్రి పదవుల్లో మహిళల వాటా 6.5 శాతం నుంచి 5.6 శాతానికి పడిపోయింది. అదే 2019లో 30 శాతంగా ఉంది. లింగ సమానత్వం మెరుగ్గా నిర్వహిస్తున్న దేశాలలో ఐస్లాండ్ వరుసగా 16ఏళ్లుగా నెంబర్ 1 స్థానంలో ఉంది. తర్వాత ఐస్‌లాండ్, నార్వే, బ్రిటన్, న్యూజిలాం డ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## హాస్టల్ ప్రాంగణంలో 25 మంది బలి



అహ్మదాబాద్: మధ్యాహ్నం ఎయిర్‌పోర్టుకు సమీపంలోని బిజె మెడికల్ కాలేజీ (బిజెఎంసి) హాస్టల్‌లో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. ఈ లోగానే విమానం వీరి హాస్టల్ క్యాంటిన్ వైపు దూసుకువచ్చింది. భీకరమైన శబ్దం తరువాత క్షణాల్లోనే విమానం మీదపడటంతో విద్యార్థులలో దాదాపు పాతిక మంది మంటలు అంటుకుని మృతి చెందారు. డైనింగ్ టేబుల్ పై ప్లేట్లలో ఆహారం ,వీటిపైనే పడి ఉన్న కాలిన మృతదేహాలతో ఇక్కడ విషాదకర వాతావరణం నెలకొంది. విద్యార్థులలో నలుగురు ఎంబిబిఎస్ చేస్తున్నారు. ఒక్కరు పిజి విద్యార్థి . శిథిలమైన భవనంలో ప్లేట్లలో వడ్డించుకుని ఉన్న అన్నం సగం తినితినకుండా విద్యార్థులు విగత జీవులు అయ్యారు. హాస్టల్ క్యాంటిన్ అంతా చెల్లాచెదరైన ప్లేట్లతో మంచినీటి గ్లాసులతో రణరంగంగా మారింది. విమానంలోని ఓ శకలం హాస్టల్‌లో ఓ భాగంలో పడి ఉంది.
ఈ ఘటనపై ఫైమా డాక్టర్ల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు మృతి చెందారు. పలువురికి గాయాలు అయ్యాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఎటువంటి సాయం చేయడానికి అయినా సిద్ధం అని ప్రకటించారు. ఘటనలో 40 మంది వరకూ డాక్టర్లు గాయపడ్డారు. ఒక్క డాక్టరు పరిస్థితి విషమంగా ఉంది. ఘటన సమయంలో తన కుమారుడు హాస్టల్ క్యాంటిన్‌లో ఉ న్నాడని, విమానం కూలుతున్నది గుర్తించి వెంటనే రెండో అంతస్తు నుంచి కిందకు దూకడంతో ప్రాణాలతో బయటపడ్డాడని విద్యార్థి తల్లి రామ్‌లీలా తెలిపారు. విమానం దూసుకువస్తున్న వైనం సకాలంలో గుర్తించి చాలా మంది పరుగులు తీయడం , కిందికి దూకడంతో వారి ప్రాణాలు దక్కాయని ఆమె వివరించారు. తన కుమారుడు ఇప్పుడు క్షేమంగా ఉన్నాడని చెప్పింది. ఆయనతో తాను ఫోన్‌లో మాట్లాడానని వివరించారు. రెండో అంతస్తు నుంచి దూకడంతో గాయాలు అయ్యాయని వివరించారు. కాగా ఘటనలో 30 నుంచి 40 మంది వరకూ జూనియర్ డాక్టర్లు గాయపడ్డారు. వీరిలో ఒక్కరిద్దరి పరిస్థితి విషమంగా ఉందని ప్రత్యక్ష సాక్షి అయిన డాక్టర్ శ్యామ్ గోవింద్ వార్తా సంస్థలకు తెలిపారు.

### విమానంలో లోపం ఉందని ముందే గుర్తించి దిగిపోయిన ప్రయాణికుడు..

అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులు, సిబ్బందితో కలిసి మొత్తం 265 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ప్రమాదాన్ని ముందు గ్రహించిన ఓ ప్రయాణికుడు విమానం నుంచి దిగిపోయాడు. గురువారం ఢిల్లీ నుంచి లండన్ వయా అహ్మదాబాద్ మీదుగా ఎయిరిండియా విమానం బయల్దేరింది. అయితే, విమానంలో లోపం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేసిన ఆకాష్ వత్స అనే ప్రయాణికుడు.. ఢిల్లీలో బయల్దేరి అహ్మదాబాద్‌లో దిగిపోయాడు. ఈ విషయాన్ని ఎక్స్‌లో తెలియజేస్తూ.. ప్రమాదానికి 2 గంటల ముందు తాను అదే విమానంలో ఉన్నానని.. అందులో లోపం ఉందని గ్రహించిన అహ్మదాబాద్ లో దిగిపోయానని, తర్వాత ఎయిర్ ఇండియాకు కూడా సమాచారం ఇచ్చానని ఆకాష్ పోస్ట్ చేశాడు. కాగా, అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్‌కు బయలుదేరిన వెంటనే ఎయిరిండియా బోయింగ్ 787 విమానం డ్రీమ్ లైనర్ నగరంలోని నివాసిత ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయట పడగా.. మిగతా అందరూ మరణించారు.

## ఉక్రెయిన్ బంపర్ ఆఫర్..
## రష్యా డ్రోన్లను కూల్చేస్తే నెలకి రూ. 2.2 లక్షలు



రష్యా డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఉక్రెయిన్ ప్రభుత్వం ఒక వినూత్న పథకాన్ని ప్రకటించింది. శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉ ంటుంది. ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ల నుంచి కేటాయించనున్నారు. దేశంలో మార్షల్ లా అమల్లో ఉన్నంతకాలం, అంటే దాదాపు రెండేళ్లపాటు ఈ పథకం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. సైన్యంపై భారం తగ్గించడంతో పాటు, రష్యా డ్రోన్ల ముప్పును మరింత సమర్థంగా ఎదుర్కోవచ్చని ఉక్రెయిన్ ప్రభుత్వం భావిస్తోంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో ఇరు దేశాలు డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఉక్రెయిన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, ఇతర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా, ఇరాన్ తయారీ షహీద్ డ్రోన్లతో దాడులు చేస్తోంది.
దీనికి ప్రతిగా ఉక్రెయిన్ కూడా తన డ్రోన్ వ్యవస్థను గణనీయంగా పటిష్టం చేసుకుంటూ, ఇటీవల 'స్పైడర్ వెబ్' పేరుతో రష్యా భూభాగాలపై దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో, పౌరుల భాగస్వామ్యంతో డ్రోన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం ఉక్రెయిన్ వ్యూహంగా కనిపిస్తోంది.

## అహ్మదాబాద్ ప్రమాదంపై బ్రిటన్ ప్రధాన మంత్రి దిగ్భ్రాంతి



అహ్మదాబాద్ విమాన ప్రమాదం పై బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. 'బ్రిటీష్ జాతీయులతో లండన్ వెళ్తున్ ఎయిర్ ఇండియా విమానం భారతదేశంలోని అహ్మదాబాద్ నగరంలో కూలిపోయింది. ఆ దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. పరిస్థితిపై భారత్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకుంటున్నాం. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని తన ఎక్స్ పోస్ట్‌లో కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం 1.39 గంటలకు ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో పాటు 242 మంది ప్రయాణికులతో లండన్ బయల్దేరింది. మొత్తం 242 మందిలో 169 మంది భారతీయులుగా అధికారులు తెలిపారు. మరో 53 మంది బ్రిటన్ దేశస్థులు, ఏడుగురు పోర్చుగల్ పౌరులు, ఒకరు కెనడా జాతీయుడు ఉన్నారు. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఎయిర్‌పోర్టుకు సమీపంలోని సివిల్ ఆస్పత్రి వద్ద బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ (%ఎవసఱఅమ్ఖ్రీ ఎశీశ్రీశ్రీవస్త్రవ ష్ట్రశీర్‌వశ్రీ%) భవనంపై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 133 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరోవైపు ప్రమాదంలో హాస్టల్ భవనాలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. అందులోని 20 మంది మెడికోలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

## ఆ దేశాల్లో భారతీయులు అప్రమత్తంగా ఉండండి

ఇరాన్, ఇజ్రాయెల్ .. ఉద్రిక్తలకు ముగింపు పలికి..సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలి భారత్ విదేశాంగ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఉద్రిక్తతలను తగ్గించే చర్యలను నివారించాలని భారతదేశం ఇరుపక్షాలను కోరుతోంది. ప్రస్తుత సంభాషణ, దౌత్య మార్గాల ద్వారా..ఇరుపక్షాలు అంతర్లీన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. రెండు దేశాలతో సన్నిహిత స్నేహపూర్వక సంబంధాలను ఇండియా కలిగి ఉంది. సాధ్యమైన అన్ని మద్దతులను అందించడానికి సిద్ధంగా ఉంది" అని ప్రకటనలో పేర్కొంది.అదే విధంగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో ఈ రెండు దేశాల్లో నివసిస్తున్న భారత పౌరులను ఉద్దేశించి అక్కడి మన ఎంబసీలు అడ్వైజరీలు కీలక సూచనలు చేశాయి. ఎవరూ అవనసర ప్రయాణాలు చేయెుద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించాయి. "ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులంతా అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించండి. ఎప్పటికప్పుడు ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి తాజా సమాచారం తెలుసుకోండి. అనవసర ప్రయాణాలు చేయెుద్దు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండండి" అని ఇరాన్ ఇజ్రాయెల్ లోని భారత దౌత్య కార్యాలయాలు తమ అడ్వైజరీలో పేర్కొన్నాయి.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు..

మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈరోజు తెల్లవారుజామున ముందస్తు వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్లు సంభవించాయని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని తెలుస్తోంది. ఈ పరిణామం ప్రాంతీయంగా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇజ్రాయెల్ సైనిక వర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం, డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక కేంద్రాలు, సైనిక కమాండ్ నిర్మాణాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ఇరాన్ దాదాపు 15 అణు వార్‌హెడ్‌లకు సరిపడా శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసిందని, ప్రయోగించగల అణ్వాయుధాన్ని తయారు చేయడానికి కేవలం కొన్ని నెలల దూరంలో ఉ ందని ఇజ్రాయెల్ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది తమ ఆత్మరక్షణ కోసం తీసుకున్న చర్య అని తెలిపింది.

## పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయబోతుందని ఇప్పటికే అమెరికా హై అలర్ట్ ప్రకటించింది. ఇరాన్, ఇరాక్‌లో ఉన్న తమ వారంతా ఖాళీ చేయాలని ట్రంప్ ఆదేశాలు ఇచ్చారు. పశ్చిమాసియా అత్యంత ప్రమాదకరమని.. తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. దీంతో ఇరాన్‌లో ఏదో జరగబోతుందన్న సంకేతాలు వెళ్లాయి. ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ పక్కా ప్రణాళిక రచించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఇజ్రాయెల్ దాడి చేయెుచ్చని ప్రపంచ మీడియా కథనాలు వెలువరిస్తోంది. ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ పూర్తిగా సన్నద్ధమైపోయినట్లుగా అమెరికా నిఘా వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు చేయెుచ్చన్న వార్తలు వినిపిస్తున్న తరుణంలో ఇరాన్ అప్రమత్తం అయింది. ఒకవేళ ఏదైనా జరిగితే అందుకు అమెరికా బాధ్యత వహించాల్సి వస్తుందని ఇరాన్ హెచ్చరించింది. విదేశాల్లో ఉన్న అమెరికా వైమానిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇక ఇరాన్‌కు చెందిన ఎక్స్ ట్విట్టర్‌లో "మేము కూడా సిద్ధంగా ఉన్నాం." అంటూ ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ స్పందిస్తూ.. ప్రస్తుతం పశ్చిమాసియా అత్యంత ప్రమాదకరమని.. దౌత్య సిబ్బంది.. సైనిక కుటుంబాలు తక్షణమే వెనక్కి వచ్చేయాలని ట్రంప్ సూచించారు.



## షేక్ హసీనాను కట్టడి చేయాలి

బంగ్లాదేశ్ తాత్కాలిక అధినేత ముహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు అప్పగించాలని అడిగితే మోడీ అంగీకరించలేదని తెలిపారు.తాజాగా లండన్‌లోని చాథమ్ హౌస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో యూనస్ మాట్లాడారు. భారత్‌లో నివాసం ఉంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని ప్రధాని మోడీని అడిగితే అందుకు అంగీకరించలేదని పేర్కొన్నారు. హసీనాను కట్టడి చేయాలని కోరగా అందుకు కూడా అంగీకరించలేదని వెల్లడించారు. బిమ్‌స్టెక్ సదస్సులో ప్రధాని మోడీతో షేక్ హసీనా గురించి మాట్లాడానని.. ఆన్‌లైన్‌లో హసీనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని.. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారని తెలియజేసినట్లు చెప్పారు. ఆమె ప్రకటనలు, ప్రసంగాలు అడ్డుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. అందుకు మోడీ.. అది సోషల్ మీడియా.. దాన్ని నియంత్రించడం సాధ్యం కాదని చెప్పినట్లు తెలిపారు.

## తప్పిన మరో ప్రమాదం..

ముంబై: మరో విమాన ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం ముంబయి నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం తిరిగి వెనక్కి వచ్చింది. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ముంబయి నుంచి లండన్‌కు బయలుదేరి మూడు గంటల ప్రయాణం తర్వాత విమానం వెనక్కి మళ్లినట్లు ఎయిరిండియా తెలిపింది. ఫ్లైట్ రాడార్ 24 ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించారు. ఫ్లైట్ ట్రాకింగ్ పోర్టల్ ఖీశ్రీఅస్త్రష్ట్రిఖఉుతీ24 నుండి వచ్చిన డేటా ప్రకారం.. విమానంూ×జ129 ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరిగి వస్తున్నట్లు చూపించింది. విమానం ఖ–టర్న్ తీసుకొని తిరిగి వస్తున్నట్లు రాడార్ గుర్తించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడులు నిర్వహించింది. రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులతో ఇరాన్ గగనతలంపై ఆంక్షలు విధించింది. తమ వైమానిక ప్రాంతాన్ని మూసివేసింది. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా విమానం తిరిగి వచ్చినట్లు తెలుస్తోంది. "ఇరాన్‌లో నెలకొన్న ఉద్రిక్తిత పరిస్థితుతలోత వైమానిక ప్రాంతం మూసివేయడంతో మా ప్రయాణీకుల భద్రత దృష్ట్యా పలు విమానాలను దారి మళ్లించడం లేదా తిరిగి వెనక్కి రావడం జరుగుతోంది" అని ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది.

# చక్కని ఆరోగ్యం

## ఈ అలవాట్లు మీ జీవితాన్నే మార్చేస్తాయి..!

ఉదయం ఎలా మొదలుపెడితే ఆ రోజు అంతా మన ఆలోచనలు శరీర స్థితి దానిపై ఆధారపడి ఉంటాయి. రోజూ ఉండే ఒత్తిళ్లు, నిద్రలేమి లాంటి సమస్యల నుంచి బయటపడటానికి కొంత సమయం మనకు మనమే కేటాయించుకోవాలి. ఉదయాన్నే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తే శరీరం మనసు రెండూ ఉల్లాసంగా ఉండగలవు. రాత్రిపూట 5 నుంచి 7 తులసి గింజలను నీటిలో నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి. ఇవి శరీరానికి తేమను చక్కగా సమతుల్యం చేస్తాయి. యాంటీఆక్సిడెంట్ లక్షణాల వల్ల శరీరంలోని వేడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పద్ధతి మీ రోజును బాగా ప్రారంభించడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఫోన్ చూస్తే మనసుకు ప్రశాంతత లేకుండా మారుతుంది. చుట్టూ జరుగుతున్న వార్తలు, సోషల్ మీడియా నోటిఫికేషన్లు మన ఉదయాన్ని తొందరగా ఆందోళనలోకి నెడతాయి. మొదటి 30 నిమిషాలు మొబైల్ కు దూరంగా ఉండండి. దానికి బదులుగా పచ్చని చెట్ల మధ్యలో కాసేపు నిశ్శబ్దంగా కూర్చోవచ్చు లేదా ప్రశాంతంగా మౌనంగా ఉండండి. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని ఉదయం తాగడం ద్వారా శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఇది జీర్ణక్రియను



మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే వేడి నీరు తాగడం మన శరీరానికి ఒక సహజ డిటాక్స్ ప్రక్రియగా పని చేస్తుంది. రోజంతా శక్తిగా ఉండాలంటే సరైన బ్రేక్ ఫాస్ట్ చాలా అవసరం. తక్కువ చక్కెర కలిగిన జీర్ణానికి అనుకూలమైన ధాన్యాలు, పండ్లు, నట్స్ తీసుకోవడం మంచిది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా స్వచ్ఛమైన ఆహారాన్ని ఎంచుకోవాలి. ఇలా చేస్తే మానసిక స్పష్టత కూడా పెరుగుతుంది. ఉదయాన్నే 5 నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చుని రోజూ ఉండే ఆందోళనల నుంచి కాసేపు విరామం తీసుకోవడం అవసరం. శ్వాసపై ధ్యానం లేదా మెలోడీ సంగీతం వినడం ద్వారా మనసు ప్రశాంతంగా మారుతుంది. ఇది శరీరానికే కాదు మన ఆలోచనల తీరుకు కూడా మంచి మార్గాన్ని కలిగిస్తుంది. మీకు ఎక్కువ సమయం లేకపోయినా సరే ఉదయాన్నే కనీసం 5 నిమిషాలు స్ట్రెచింగ్ లేదా సూర్య నమస్కారాలు చేయడం శరీరానికి మంచి శక్తిని ఇస్తుంది. కండరాల ఉల్లాసం, రక్త ప్రసరణ మెరుగుపడటం, శరీరం ఫ్రెష్ గా మారడం లాంటి లాభాలు ఉంటాయి. నిద్రలేచిన వెంటనే ఆ రోజు చేయాల్సిన ముఖ్యమైన పనులను గుర్తించండి. వాటికి ప్రాధాన్యతనిచ్చి దృష్టి పెట్టండి. ఇలా చేస్తే పనులపై స్పష్టత ఏర్పడి ఇతర ఆందోళనలు దూరంగా ఉంటాయి. ఇది మీ పనిదినాన్ని విజయవంతంగా మారుస్తుంది. ఈ అలవాట్లను ప్రతి ఉదయం పాటిస్తే శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా మీకు దక్కుతుంది. చిన్న చిన్న మార్పులతో పెద్ద మార్పులను సాధించవచ్చు.

## దానిమ్మ ఆకులతో ఆరోగ్య ప్రయోజనాలు



అవును ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం..దానిమ్మ ఆకులు ఎంతో పోషకమైనవిగా చెబుతున్నారు. దానిమ్మ ఆకుల వల్ల జీర్ణ సమస్యల నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఇది అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. ఇది నిద్ర సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దానిమ్మ ఆకులను ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివని అందరికీ తెలుసు. కానీ, దానిమ్మ ఆకులు కూడా అంతే ఆరోగ్యవంతమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా..? అవును ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం..దానిమ్మ ఆకులు ఎంతో పోషకమైనవిగా చెబుతున్నారు. దానిమ్మ ఆకుల వల్ల జీర్ణ సమస్యల నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఇది అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. దానిమ్మ ఆకులు మంచి ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేదంలో ఉపయోగిస్తారు. కామోద్దీపన వ్యాధులు, విరేచనాలు, మలబద్ధకం వంటి వ్యాధులతో బాధపడేవారు దీని రసం తాగడం ద్వారా త్వరగా ఉపశమనం పొందుతారని చెబుతారు. ఇది జీర్ణక్రియను సజావుగా చేయడంలో సహాయపడుతుంది. ఈ ఆకులు కడుపు నొప్పి, జీర్ణ సమస్యలు వంటి వివిధ ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఈ దానిమ్మ ఆకుల కషాయాన్ని ప్రతి ఉదయం మీరు నిద్రలేచిన వెంటనే లేదా రాత్రి పడుకునే ముందు తాగితే మంచిది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, దానిమ్మ ఆకును తినడం వల్ల శరీరానికి మంచి పోషకాలు లభిస్తాయని చెబుతారు. ఇది నిద్ర సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దానిమ్మ ఆకులను ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

## డయాబెటిస్ వల్ల జ్ఞాపకశక్తి దెబ్బతింటుందా..?

ఈ రోజుల్లో డయాబెటిస్ వల్ల జ్ఞాపకశక్తి తగ్గే ప్రమాదం ఎక్కువగా కనిపిస్తోంది. మెదడుకు శక్తిని అందించే గ్లూకోజ్ సరఫరా లేకపోవడం, ఇన్సులిన్ ప్రభావం వల్ల మెదడు పనితీరు ప్రభావితమవుతుంది. సరైన ఆహారం, వ్యాయామం, నిద్ర, మానసిక విశ్రాంతి తో జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. ప్రస్తుత రోజుల్లో డయాబెటిస్ సమస్య సాధారణ జీవనశైలి వ్యాధిగా మారిపోయింది. ఈ వ్యాధి రక్తంలో చక్కెర స్థాయిని పెంచడమే కాదు.. శరీరంలోని చాలా భాగాలపై చెడు ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిపై దీని ప్రభావం ఎక్కువగా కనిపించవచ్చు. జ్ఞాపకశక్తి తగ్గడానికి కారణాలు ఏంటి..? విజ్ఞానపరంగా అమ్నీషియా అని పిలిచే జ్ఞాపక లోపం చాలా కారణాల వల్ల రావచ్చు. మెదడుకు రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం మెదడులో గాయాలు, దెబ్బలు ఎక్కువ కాలం మద్యం తాగడం

మెదడును ప్రభావితం చేసే వైరల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు కొంత మందికి షుగర్, థైరాయిడ్, మెటబాలిజం సంబంధించిన వ్యాధులు

మానసిక ఒత్తిడి, నిద్రలేమి డయాబెటిస్ జ్ఞాపకశక్తి మధ్య సంబంధం రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు.. మెదడుకు కావాల్సిన గ్లూకోజ్ సరఫరాకు ఇబ్బంది కలుగుతుంది. దీనివల్ల మెదడు శక్తిని కోల్పోయి తాత్కాలిక జ్ఞాపక లోపానికి దారితీస్తుంది. ఇది రోజురోజుకూ పెరుగుతూ ఎక్కువ కాలం ఉండే మెంటల్ డిక్లైన్ (జ్ఞాపకశక్తి కోల్పోవడం)గా మారే ప్రమాదం ఉంది. ఇన్సులిన్ సరిగా విడుదల కాకపోవడం వల్ల మెదడులోని నరాల్లో సంకేతాలు పంపడం మారిపోతుంది. శరీరంలోని కొన్ని భాగాలు మెదడుకు అవసరమైన శక్తిని ఇవ్వకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కొన్ని పద్ధతులు పాటిస్తే జ్ఞాపకశక్తి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. అధిక కార్బోహైడ్రేట్లు, తీపి పదార్థాలను తగ్గించండి. ఫైబర్, ప్రోటీన్, మంచి కొవ్వులు ఉన్న ఆహారాన్ని తీసుకోండి. ప్రతిరోజూ కనీసం



30 నిమిషాలు నడక, యోగా లేదా ప్రాణాయామం లాంటి గుండెకు మంచి చేసే వ్యాయామాలు చేయండి. ఇవి మెదడుకు రక్త ప్రసరణ మెరుగుపరచడంలో సహాయపడతాయి. మద్యం, ధూమపానం మానేయాలి.. ఇవి మెదడు పనితీరును తగ్గించడమే కాకుండా.. జ్ఞాపకశక్తిని బలహీనంగా చేస్తాయి. రోజూ కనీసం 7 నుండి 8 గంటలు నిద్రపోవడం మెదడు విశ్రాంతికి జ్ఞాపకశక్తి మెరుగుదలకీ చాలా ముఖ్యం. చదవడం, క్రాస్ వర్డ్స్, పజిల్స్, శ్రద్ధగా వినడం లాంటివి మెదడును చురుకుగా ఉంచుతాయి. ధ్యానం కూడా మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. జ్ఞాపక లోపం ఎక్కువగా ఉంటే న్యూరాలజిస్ట్ లేదా ఎండోక్రైనాలజిస్ట్ ను సంప్రదించడం మంచిది. అవసరమైతే మెమరీ ఎన్ హాన్సింగ్ మందులపై సలహా తీసుకోవచ్చు. డయాబెటిస్ వల్ల మెదడు పని తీరు తగ్గే అవకాశం ఉన్నా.. సరైన జీవనశైలి, ఆహార నియమాలు, మానసిక ప్రశాంతతతో ఉన్నప్పుడు మనం జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. ముందు జాగ్రత్తలు తీసుకోవడమే మానసిక ఆరోగ్యానికి మంచి భవిష్యత్తును అందిస్తుంది.

## కలబంద జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో..

జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.

కలబంద ఎన్నో సుగుణాలు ఉన్న ఔషధ మొక్క. కలబందలోని విటమిన్ దీ, జ, జు, ఫోలిక్ యాసిడ్ వంటి అనేక పోషకాలు ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మెరుగైన



ఫలితాలు ఉంటాయి. కలబంద రసం మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పని చేస్తుంది. శరీరంపై ఏర్పడే గాయాలు మాన్పించే గుణాలు కలబందలో ఉన్నాయి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. కలబంద గుజ్జు, కొబ్బరి నూనెను కలిపి జుట్టుకు పట్టిస్తే ఎంతో మృధువుగా తయారవుతుంది. తలలో చుండ్రు వదిలిపోతుంది. కలబందలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్స్, ఖనిజాలు అధిక బరువును తగ్గిస్తాయి. ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును కలిపి తాగాలి. ఇది ఎంతో మేలు చేస్తుంది. కడుపులోని కొవ్వు, చెడుపదర్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ క్లీన్ అయిపోతాయి. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంలో అలోవెరా జ్యూస్ సాయం చేస్తుంది

. జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.

## స్టార్ ఫ్రూట్ ఉంటే చాలు.. అనారోగ్య సమస్యలకు చెక్..



పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒక ప్రత్యకమైన ఆకారంను కలిగి ఉంటుంది. నక్షత్ర ఆకారంలో కనిపించే ఈ పండు జ్యూసీ జ్యూసీగా ఉండడమే కాదు బాగా పండిన పండ్లు పసుపురంగులోకి మారి తియ్యగా ఉంటాయి. పచ్చి పండ్లు పుల్లగా ఉంటాయి. ఈ స్టార్ ఫ్రూట్ లో విటమిన్ ఎ, బి , సి పుష్కలంగా ఉంటాయి. అధికంగా ఫైబర్: ఈ పండులో ఎక్కువ శాతం ఫైబర్, తక్కువ కేలరీలు నిండి ఉంటుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థకు మంచిది. అంతేకాదు ఈ పండు ప్రేగు శుభ్రపరుస్తుంది. దీని తరచు తింటే అనారోగ్యం దరి చేరదు. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది: స్టార్ ఫ్రూట్స్ మీ కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. అంతేకాదు రక్తంలోని పేరుకున్న కొవ్వును కూడా తొలగిస్తుంది. మీకు కొలెస్ట్రాల్ సమస్య ఉంటె ఈ పండును కచ్చితంగా తినండి.బరువు తగ్గడానికి మంచి సహాయకారి: పోషకాలతో నిండి. తక్కువ కేలరీలు కలిగిన ఈ స్టార్ ఫ్రూట్ బరువు తగ్గడానికి అనువైన పండు. జీవక్రియను పెంచుతుంది. శరీరంలోని ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. గుండెకు మంచిది:

గుండె సమస్యతో బాధపడుతున్నవారికి కూడా ఈ పండు ఎంతగానో సహాయపడుతుంది. సోడియం, పొటాషియం, ఇతర ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న స్టార్‌ఫ్రూట్స్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తినిచ్చే మంచి బూస్టర్: స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. స్టార్ ఫ్రూట్‌లో మెగ్నీషియం, ఐరన్, జింక్, మాంగనీస్, పొటాషియం . ఫాస్పరస్ ఉన్నాయి. అందుకే వీటిని తినాలని డాక్టర్లు కూడా సూచిస్తారు.

## ఫ్యాటీ లివర్‌ను తగ్గించే జ్యూస్..!

మన శరీరంలో కాలేయం చాలా ముఖ్యమైన అవయవం. ఇది సరిగా పనిచేయాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. ఈ మధ్య నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనే సమస్య చాలా మందిలో కనిపిస్తోంది. దీన్ని నివారించడంలో బీట్ రూట్ జ్యూస్ చాలా సహాయపడుతుంది. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలతో నిండి ఉంటుంది. బీట్ రూట్ లో పొటాషియం, సోడియం, ఫాస్ఫరస్, కాల్షియం, మాగ్నీషియం, ఐరన్, జింక్ లాంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయి. ఇందులో శరీరానికి కావాల్సిన విటమిన్లు, ఫైబర్, చక్కెర, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్ జ్యూస్ తాగితే శక్తి పెరుగుతుంది. కాలేయాన్ని శుభ్రపరచడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. బీట్ రూట్ లో ఉండే బీటైన్ అనే పదార్థం కాలేయానికి చాలా అవసరం. ఇది శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. దీని వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. ఇది డిటాక్స్ ప్రక్రియను వేగవంతం చేస్తూ శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది. శరీరంలో అలసట లేకుండా శక్తివంతంగా ఉండటానికి బీట్ రూట్ జ్యూస్ సహాయపడుతుంది. రోజూ కొంత బీట్ రూట్ జ్యూస్ తాగితే శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో ఉండే నైట్రేట్ పదార్థం నైట్రిక్ ఆక్సైడ్ గా మారి రక్తనాళాలను విస్తరిస్తుంది. దీని వల్ల రక్త ప్రవాహం బాగా జరుగుతుంది. ఇది శరీరానికి తక్కువ ఒత్తిడితో రక్తాన్ని అందించేందుకు సహాయపడుతుంది.బీట్ రూట్ లో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో కణాల దెబ్బతినటాన్ని అరికట్టవచ్చు. దీని వల్ల కాలేయ కణాలు ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. బీట్ రూట్ జ్యూస్ రోజూ తాగడం వల్ల కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కొంతమంది బీట్ రూట్ ను ఉడకబెట్టి తింటారు. మరికొందరు జ్యూస్ రూపంలో తీసుకుంటారు. జ్యూస్ రూపంలో తీసుకుంటే శక్తి త్వరగా శరీరానికి అందుతుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. దీని వల్ల శరీరంలో అవసరం లేని పదార్థాలు త్వరగా బయటకు వెళ్తాయి.ప్రతిరోజూ 100 మిల్లీలీటర్ల బీట్ రూట్ జ్యూస్ తాగితే దాదాపు 95 కిలో కేలరీల శక్తి, 22.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, కొంత ప్రొటీన్, కొవ్వు పదార్థాలు, ఫైబర్, సహజ చక్కెరలు లభిస్తాయి. ఇవన్నీ కలిసి శరీరానికి అవసరమైన అన్ని మినరల్స్ ను అందిస్తాయి. పరిశోధనల ప్రకారం బీట్ రూట్ జ్యూస్ తాగడం వల్ల లివర్ ఎంజైమ్స్ చురుకుగా పనిచేస్తాయని కాలేయానికి మేలు జరుగుతుందని తేలింది. కాలేయం సహజంగా చేసే డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఇది దీర్ఘకాలంలో కాలేయం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది. బీట్ రూట్ జ్యూస్ కొవ్వు కాలేయ సమస్యను నివారించడమే కాక శరీరానికి శక్తిని అందించి కాలేయాన్ని చురుకుగా పనిచేసేలా చేస్తుంది. రోజూ పరిమిత మోతాదులో తీసుకుంటే.. దీర్ఘకాల కాలేయ ఆరోగ్యానికి ఇది ఒక అద్భుత సహాయకారిగా నిలుస్తుంది.

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం.!

- హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర నేతలు
- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్
- మహాసభలో పలు తీర్మానాల ఆమోదం





హనుమకొండ, జూన్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) : జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) లక్ష్యమని జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజెఎఫ్ తృతీయ జిల్లా మహాసభ టీ.వీ రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం టీడబ్ల్యూజెఎఫ్ పోరాటాలు చేస్తున్నదని అన్నారు. భవిష్యత్తులోనూ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడమే కాకుండా జర్నలిస్టు పక్షాన ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యం

రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం సాధ్యమని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు.జర్నలిస్టులకు టిడబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పట్టణ స్థాయి జర్నలిస్టులతో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం టిడబ్ల్యూజెఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. నివేశన స్థలాల సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.

సంతాప తీర్మానం

మహాసభలో సంతాప తీర్మానాన్ని దామెర రాజేందర్ ప్రవేశపెట్టారు. ఇటీవల మృతి చెందిన ఐఎఫ్ డబ్ల్యుజే నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విక్రమ్ రావుతో పాటు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి బాల్నే తిలక్ బాబు, జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు నాయకపు సుభాష్ (ఆంధ్రజ్యోతి), శంకర్ (ప్రజాపక్షం)లతో పాటు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన జర్నలిస్టులకు, గురువారం దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసిన విమాన ప్రమాదంలో



మృతిచెందిన ప్రయాణికులకు, మెడికల్ విద్యార్థులకు టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా మహాసభ సంతాపం ప్రకటిస్తుందనే నిర్మాణాన్ని ప్రవేశపెట్టారు. మహాసభలో ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

పలు తిర్మాణాలు ఆమోదించిన మహాసభ

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ రూ. 20 వేల పెన్షన్ ఇవ్వాలని, నివేశన స్థలాల, శిక్షణా తరగతులు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ తదిత అంశాలపై మహాసభ నిర్మాణాలను ఆమోదించింది.

ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక ...

టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు టీ.వీ.రాజు,ప్రధాన కార్యదర్శిగా అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్ లను మహాసభ ఎన్నుకుంది. కార్యవర్గ సభ్యులుగా కొండ్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మరుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం.ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజులను ఏకగ్రీవంగా నియమించారు. దీంతోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్ లను ఆమోదించారు. హనుమకొండ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు. మహాసభలో టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో నేడు భారీ వర్షాలు

నిజామాబాద్ జూన్ 13(వుదయం ప్రతినిధి): తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరించడంతో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. దక్షిణ, పశ్చిమ జిల్లాల్లో 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులతో పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, వికారాబాద్‌లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది.

## కొడుకు పుట్టి చనిపోయాడని ఉరేసుకొని తండ్రి ఆత్మహత్య

జుక్కల్, జూన్ 13(వుదయం ప్రతినిధి): కొడుకు పుట్టి చనిపోయాడని ఓ తండ్రి ఆసుపత్రిలోనే ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలు భార్య డెలివరీ కోసం ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే కుమారుడు జన్మించి చనిపోవడంతో మనస్తాపం చెందిన సాయిలు ఆస్పత్రి ఆవరణలోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## బడిబాట విసిడి ఆవిష్కరణ

కరీంనగర్, జూన్ 13(వుదయం ప్రతినిధి): : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి "విద్యావాహిని-బడిబాట పాట" పేరుతో రూపొందించిన విసిడిని కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ పాటను కాందూరి వెంకటేశ్వర్లు రచించగా కేబి శర్మ సంగీతం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు నంది శ్రీనివాస్ ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"

చొప్పదండి, జూన్ 13(వుదయం ప్రతినిధి): చొప్పదండి మండలం నోముల రాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో " శుక్రవారం సభ" నిర్వహించారు. తల్లులకు బిడ్డల పెరుగుదలపై అవగాహన కల్పించారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలకు బాలామృతం ఇస్తామని తెలిపారు. అమ్మ మాట అంగన్వాడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లల గృహాలను సందర్శించారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు.

## మీర్జంపేటకు చెందిన అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



పెద్దపల్లి జిల్లా జూన్, 13, (వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోనిగ్రామానికి చెందిన పర్లపెల్లి రాకేష్, పులి నరేందర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వైద్యానికి అధిక ఖర్చులు వచ్చిన నేపథ్యంలో గ్రామ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్‌ను సంప్రదించారు.సదానందం ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేశారు. దరఖాస్తు ప్రకారం నరేందర్‌కు ?8,000, రాకేష్‌కు ?12,000 మంజూరు చేశారు.ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల వేణి సదయ్య, మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, మాజీ సర్పంచ్ మదాసి సతీష్, ఉయ్యాల పోచాలు, ఉయ్యాల స్వామి, అల్లం దేవేందర్, బొద్దుపెల్లి మల్లేష్, చల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధితులు తమకు సహాయం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించండి**

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**

నాగర్ కర్నూల్ జూన్ 13(వుదయం ప్రతినిధి) శుక్రవారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ లోని సమావేశ మందిరంలో క్షేత్ర సాయి సిబ్బందికి సీజనల్ వ్యాధుల నివారణ పై

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి గారు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా

డి ఎమ్ హెచ్ ఓ గారు మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది ఇంతకుముందు గత సంవత్సరం ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, నీళ్ల విరోచనాలు, జ్వరాలు నమోదైన గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో అంటు వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, మలేరియా , చికున్ గున్యా రాకుండా

ప్రతి శుక్రవారం పొడి దినం(డ్రై డే) పాటించాలని, దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు ఇనుప



జాలీలను బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని,

ఇంటి ఆవరణలో , పరిసరాలలో నీరు నిలవకుండా చేసుకోవాలని, పాత టైర్లు, పనికిరాని ప్లాస్టిక్ మరియు గాజు సీసాలు, డిస్పోజబుల్ కప్పులు, కొబ్బరి చిప్పలు తమ ఇంటి ఆవరణలో లేకుండా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మరియు అనుమానం ఉన్న వారి రక్త నమూనాలను టి-డయాగ్నొస్టిక్ హబ్ కు ప్రతినిత్యం పంపాలని తెలియజేశారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని , ముఖ్యంగా పరిశుభ్రమైన త్రాగునీరు, చేతుల పరిశుభ్రత , పరిసరాల పారిశుధ్యం గురించి ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గాలి ద్వారా వ్యాపించే స్వైన్ ఫ్లూ, కోవిడ్- 19 నివారణ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జూన్ 16వ నుండి జులై 31 వ తారీకు వరకు నిర్వహించబోతున్న "నీళ్ల విరేచనాలను ఆపండి" కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు

ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల ఇంటికి వెళ్లి ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని, డయేరియా కలిగిన పిల్లలకు జింక్ మాత్రలు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, ఎపిడెమియాలజిస్ట్ ప్రవల్లిక, ఎ .ఎం. ఒ ఆర్. శ్రీనివాసులు, డిపిఓ రేనయ్య, ఏపీవో

విజయ్ కుమార్ ,రాజేష్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# విమాన ప్రమాద మృతులకు నివాళులు.



కోదాడ టౌన్ జూన్ 13(వుదయం) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఏజెంట్ల సమైక్య అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు సహా ఎంతో భవిష్యత్ ఉన్న వైద్య విద్యార్థులు మరణించడం బాధాకరమని రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సొందిమియా, ఏడియం సంజీవయ్య, ఏబీఎమ్ రాము, పోతుగంటి వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం, అహమ్మద్ అలీ, వీరారెడ్డి, రాజశేఖర్, అమర్ సింగ్, విజయ శంకర్, కన్నయ్య, సైదా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

సనత్‌నగర్, జూన్ 13(వుదయం ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో నూతనంగా అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు మరియు దుస్తులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయించాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ్ జ్యోతి, ఎంఈఓ హరీష్ చంద్ర తో పాటు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బస్సులు, వ్యాన్‌లపై రెండో రోజు కొనసాగుతున్న తనిఖీలు

ఉప్పల్, జూన్ 13(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఉప్పల్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి అధ్వర్యంలో ఆర్టీఏ అధికారుల శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్సులు, వ్యాన్‌ల ఫిట్నెస్ వాలిడిటీ, డ్రైవర్ అర్హత కలిగిన వారేన,

ట్రాన్స్పోర్ట్ వాహనమేనా అని తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిన్నటి నుండి ఈరోజు వరకు సుమారు 45 వాహనాలను సీజ్ చేసినట్లు వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు.

# 11 ఏళ్ల మోడీ పాలనలో దేశం పరిపూర్ణాత్మకమైన అభివృద్ధి

వెల్దండ జూన్ 13 (వు దయం ప్రతినిధి) భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశం పరిపూర్ణాత్మకమైన అభివృద్ధి సాధించిందని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి పేర్కొన్నారుకల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పార్టీఅధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ కా అమృత్ కాల్' కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం నాయకులు వెల్దండ మండల ఇన్చార్జ్ బండెల రామచంద్ర రెడ్డి మండల అధ్యక్షులు కురిమిద యాదగిరి మాట్లాడారు11 సంవత్సరాలలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు అందించిన అద్భుతమైన సుపరిపాలనలో పరిపూర్ణాత్మకమైన అభివృద్ధి సాధించిన అనేక అంశాలను మోడీ గారి పరిపాలనలో నేషనల్ హైవే, రైల్వే, ఎయిర్పోర్ట్స్, నిరుద్యోగ పరిష్కారం, రక్షణ రంగం, ఉత్పత్తులు అనేక రంగాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలో పాల్గొన్నడం జరిగింది.భారతదేశం 2047 కళ్ళ వికసిద్భారత్ గా పురోగమించడంలో



ప్రజలు నిండు మనసుతో మోడీ %చీఖతీవఅనతీఖ వీశీఎఱ% గారిని ఆశీర్వదించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డిబిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస్ చారి నాయకులు మాజీ %ఎజ్ష% జంగయ్య యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి మోహన్ రెడ్డిమండల ప్రధాన కార్యదర్శి కెశముని జంగయ్య శ్రీశైలం ముదిరాజ్‌బిజెపి సీనియర్ నాయకుడు శశిధర్ రెడ్డిబిజెపి మండల కార్యవర్గ సభ్యులు శ్రీశైలం శ్రీకాంత్ బిజెపి మండల కార్యవర్గ సభ్యులు, వెంకటేష్ బీజేవైఎం మండల కార్యవర్గ సభ్యులు, బిజెపి మండల అన్ని గ్రామాల బూతు అధ్యక్షులుబిజెపి సీనియర్ నాయకులునాయకులు పాల్గున్నారు.

## టాస్కా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

మేడ్చల్,జూన్ 13(వుదయం ప్రతినిధి):మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ మండల కేంద్రం డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల హక్కుల పరిరక్షణ కొరకై శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయి వేణు మాధవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగంలో వయోధికుల హక్కుల చట్టం రూపొందించబడినదని, వృద్ధులు పోషించుకోలేని స్థితిలో ఉన్న వారికి వారి పిల్లలు భరణం చెల్లించాలన్నారు.

# 21వ డివిజన్ లో మొక్కలు నాటిన నాయకులు...



కుత్బుల్లాపూర్, జూన్ 13,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ మాజీ కార్పొరేటర్ కాసాని శిరీష ముదిరాజ్ ఆదేశానుసారం బి అర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు హరితహారం కింద తడి చెత్త, పొడి చెత్త, గవర్నమెంట్ స్కూల్ ప్రాగాణంలో, డివిజన్ లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులు, అధికారులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

సిరిసిల్ల,జూన్ 13(వుదయం ప్రతినిధి): సిరిసిల్ల జిల్లా కందికట్కూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ)లో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నిర్మల, గాలిపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పావని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీంద్ర రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూలిన విమానం..

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం..**

**జనావాసాల్లో కూలిన ఎయిర్ ఇండియా ఫ్లైట్**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు.









**కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం.

ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నాం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నాం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు..**

గాంధీనగర్: ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు. అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే సీటు ఏ11 ప్రయాణికుడు నడుచుకుంటూ బయటకు వచ్చినట్లు పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రయాణికుడు 38ఏళ్ల రమేష్ పటేల్ అని తెలుస్తోంది. విమానం కూలిన తర్వాత ఎమర్జెన్సీ గేటు నుంచి భయటకు వచ్చినట్లు అహ్మదాబాద్ పోలీసులు ఆలస్యంగా గుర్తించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడ్డాడని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జీఎస్ మాలిక్ చెప్పారని ఏఎన్ఐ నివేదించింది.11%ూ% సీటులో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ప్రయాణికుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు.అయితే,మరణాల సంఖ్య గురించి స్పష్టత ఇవ్వలేదు. కానీ నివాస ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది'అని మాలిక్ అన్నారు.

**కేంద్రం హెచ్చరికను పెడ చెవిన పెట్టి..**

**242 మంది మృతికి ఎయిరిండియానే కారణమా?**

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీతో సహా 242 మంది ప్రయాణికులు మరణించిన జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. మరణాలపై కేంద్రం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ విమాన ప్రమాదానికి కారణం ఎయిరిండియా?నిర్లక్ష్యమేనని తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నాం కూలిన విమానం ఇప్పటికే గతంలో పలు మార్లు మొరాయించింది. గత డిసెంబర్‌లో ఇదే ఫ్లైట్‌లో పొగలు కమ్ముకున్నాయి. గతవారం ఇదే విమానం ప్యారిస్ వెళ్తుండగా మొరాయించడంతో పైలెట్ షార్జాలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వరుస ఘటనలపై విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానానికి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పట్టించుకోలేదని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గురువారం మధ్యాహ్నం 1.38 నిమిషాలకు 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో బోయింగ్ 787-7 డ్రీమ్ లైనర్ విమానం బయల్దేరింది. అయితే ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే.. 1.43ని. ప్రాంతంలో విమానం ప్రమాదానిక గురైంది. సుమారు 825 అడుగుల ఎత్తులో క్రాష్ ల్యాండ్ అయ్యింది. నేరుగా ఓ చెట్టును ఢీ కొట్టి జనావాసాలపై పడింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే.. అదీ ఎయిర్‌పోర్ట్ పరిధిలోనే ప్రమాదానికి గురైనట్లు డీజీసీఏ ప్రకటించింది. విమానంలో ఉన్న మొత్తం 242 మంది మృతి చెందినట్లు సమాచారం. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు,10 మంది విమాన సిబ్బంది మృత్యువాత పడ్డారు. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు,ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు.

**కూలిన విమానం..**


సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం 110 మంది ప్రయాణికులు మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఎయిర్ పోర్టు నుంచి బయల్దేరని ఎయిరిండియా విమానం మేఘాని నగర్‌లోని బీజే ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కూలింది. ఈ విమాన ప్రమాదంలో 20మంది వైద్య విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది. భోజనం సమయం కావడంతో హాస్టల్‌లోనే పీజీ వైద్య విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## కనిపించని 'ఉగ్ర'భయం..



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం ఒక్కసారి స్తంభించిపోయింది. అప్పటికే విహారయాత్రలకు టికెట్లు బుక్ చేసుకున్న వాళ్లు చాలా మంది ప్రయాణాలు రద్దు చేసుకున్నారు. దీని ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న ప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్రపైనా పడుతుందని అంతా భావించారు. అయితే, అనుమానాలను పటాపంచలు చేస్తూ.. భారీ సంఖ్యలో యాత్రికులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. జమ్మూకశ్మీర్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమర్‌నాథ్ గుహకు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లాలి. దీనికి పహల్గాం ఓ బేస్ క్యాంప్‌గా ఉపయోగపడుతుంది. అక్కడికి చేరుకున్న యాత్రికులు కొద్దిసేపు సేదతీరి మళ్లీ ప్రయాణం ప్రారంభిస్తారు. అదే ప్రాంతంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడంతో యాత్రికుల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావించారు. అయితే, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 3న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమై ఆగస్టు 9న ముగుస్తుంది. గతేడాది 52 రోజుల పాటు యాత్ర జరగ్గా.. ఈ సంవత్సరం మాత్రం కేవలం 38 రోజుల్లోనే ముగియనుంది. పహల్గాం, బాల్‌తాల్ మార్గాల్లో యాత్రికులను అనుమతించనున్నారు. దాదాపు 5 లక్షల మందికిపై భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని శ్రీ అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్ఏఎస్‌బీ) అంచనావేస్తోంది. అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకోవడాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. దీనిని దర్శిస్తే సాక్షాత్తు పరమశివుడిని దర్శించుకున్నట్లేనని నమ్ముతారు.

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన



**ఢిల్లీ:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు విమాన ప్రమాదం జరిగిన వెంటనే హెూంమంత్రి అమిత్ షా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారకర ఘటన అని మోదీ ట్వీట్ చేశారు. తాను ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షిస్తున్నానని,. బాధితులకు సహాయం చేస్తున్న మంత్రులు, అధికారులతో మాట్లాడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి**

విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందన్నారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్న ఆమె.. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుందన్నారు.

కాగా, ఈ రోజు గురువారం(జూన్ 12) అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 100 మందిపైగా దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు.

ఇది మాటల్లో వర్ణించలేని హృదయవిదారక ఘటన : మోదీ

ఇందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు, ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. విమాన ప్రమాద ఘటన తర్వాత పలు మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. :

## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ప్రమాద ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం" అన్నారు.

# ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు



**జెరుసలేం:** పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు. ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది. అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోలన నెలకొంది.

# భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఇదో చక్కని అవకాశం: కెనడా

**కెనడా ప్రధాని మార్క్ కార్నే**




**టొరంటో:** అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవిధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో.. వాణిజ్య సంబంధాలను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత్ ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది. ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదిక అని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు.

" కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ఓ ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నింటిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదునుపెడుతున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను" అని మనీందర్ మీడియాకు తెలిపారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్లు తెలిపారు. మరోవైపు కెనడా గడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు ఓ చక్కని వేదికని పేర్కొన్నారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. క్రమంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలోనే మనీందర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు..

## వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం



ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.